APTEL /26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 184 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 సోమవారం 24 ఆగస్టు 2026 వెల : 05/-

# ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై ఆందోళన

- రంగంలోకి 21 మంది మాజీ కెప్టెన్లు
- ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై పాక్ ప్రధానికి లేఖ
- లేఖ రాసిన వారిలో గవాస్కర్, కపిల్ దేవ్ సహా 21 మంది మాజీ కెప్టెన్లు
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు జరపాలని డిమాండ్
- ఇది రాజకీయ జోక్యం కాదని, కేవలం క్రీడా స్ఫూర్తితోనే అని స్పష్టీకరణ



పాకిస్థాన్ మాజీ ప్రధాని, ప్రపంచ కప్ విన్నింగ్ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఆయనకు మానవతా దృక్పథంతో మెరుగైన వైద్య సంరక్షణ అందించాలని కోరుతూ ప్రపంచవ్యాప్తంగా 21 మంది మాజీ క్రికెట్ కెప్టెన్లు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు లేఖ రాశారు. వీరిలో భారత క్రికెట్ దిగ్గజాలు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, దిలీప్ వెంగ్‌సర్కార్ కూడా ఉండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇది రాజకీయ జోక్యం కాదని, కేవలం క్రీడా స్ఫూర్తితోనే ఈ విజ్ఞప్తి చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. గత మూడేళ్లకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్న 73 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌కు ఆయన వ్యక్తిగత వైద్యులతో కూడిన బోర్డుతో వైద్య పరీక్షలు జరిపించాలని పాక్ సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించింది. అయితే, ఆ ఆదేశాలు పూర్తిగా అమలు కాలేదని ఈ లేఖలో మాజీ కెప్టెన్లు ఆరోపించారు. కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా, కేవలం కొన్ని గంటల పాటే ఆసుపత్రిలో ఉంచి ప్రభుత్వ వైద్యులతో పరీక్షలు జరిపి, 'ఆరోగ్యంగానే ఉన్నారు' అని చెప్పి తిరిగి జైలుకు పంపించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇమ్రాన్ కుడి కంటి చూపు మందగించిందని వస్తున్న వార్తలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ లేఖలో మాజీ

2 లో

# అమెరికా పర్యటన రద్దు..

- అండగా నిలిచిన ఖర్గేకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు
- కేంద్రం అనుమతి నిరాకరించడంతో అమెరికా పర్యటన రద్దు
- లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన సీఎం



హైదరాబాద్, ఆగస్టు 23 : తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం 'రాజకీయ కారణాలతో' అనుమతి నిరాకరించిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ క్లిష్ట సమయంలో తనకు బలమైన మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. లండన్‌లో తాను చేపట్టాల్సిన అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినందున, తొలుత అనుకున్న ప్రకారం బోస్టన్‌కు వెళ్లకుండానే తన పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "గడిచిన మూడు రోజులుగా లండన్‌లో నాకు లభించిన మద్దతుకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ అంశంలో నాకు మద్దతుగా నిలిచిన పార్టీకి, నాయకులకు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు.

2 లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం

- ఉత్తరాంధ్రకు వర్ష సూచన, మత్స్యకారులకు హెచ్చరిక - వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం - ఉత్తరాంధ్రలో నేడు, రేపు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం - తీరం వెంబడి గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు - మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని విపత్తుల సంస్థ హెచ్చరిక




అమరావతి, ఆగస్టు 23 : వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో నేడు, రేపు పలుచోట్ల మోస్తరు నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. సముద్రం అలజడిగా ఉండి, కెరటాలు ఎగసిపడే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసింది. ఐఎండీ నివేదిక ప్రకారం, ఆగస్టు 23, ఆదివారం ఉదయం నాటికి ఈ అల్పపీడనం వాయువ్య బంగాళాఖాతంలోనే స్థిరంగా కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా

2 లో



# ఏపీ లిక్కర్ రవాణా స్కాం

- మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్

అమరావతి, ఆగస్టు 23 : ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆదివారం అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు

2 లో

ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది

# అబద్ధాల ప్రచారం

- కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు



అమరావతి, ఆగస్టు 23 : ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ

2 లో

# జపాన్‌లో మళ్లీ భూకంపం..

- వణికిన రాజధాని టోక్యో



జపాన్‌లో వరుస భూకంపాలు ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే మరోసారి అక్కడ భూమి కంపించింది. ఈరోజు తెల్లవారుజామున తూర్పు జపాన్‌లో సంభవించిన ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రతతో నమోదైంది. రాజధాని టోక్యోలోనూ దీని ప్రభావం స్పష్టంగా కనిపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. అయితే, అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేయకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. దక్షిణ ఇబరాకి ప్రిఫెక్చర్ కేంద్రంగా, భూమికి సుమారు 70 నుంచి 78 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) వెల్లడించింది. దీని తీవ్రతను జేఎంఏ 5.9గా నమోదు చేయగా, యూఎస్ జియోలాజికల్ సర్వే, జర్మన్ జీఎఫ్‌జడ్ సంస్థలు 5.8గా పేర్కొన్నాయి.

2 లో

బంగ్లాదేశ్‌లో దారుణం

# రిటైర్డ్ హిందూ టీచర్ కుటుంబం హత్య

- రిటైర్డ్ టీచర్, భార్య, ఇద్దరు పిల్లలతో సహా నలుగురిని హతమార్చిన దుండగులు
- డ్రగ్స్ తీసుకుంటుండగా అడ్డుకున్నందుకే ఈ ఘాతుకం
- ఘటనకు సంబంధించి ఇద్దరు యువకులను అరెస్ట్ చేసిన పోలీసులు



బంగ్లాదేశ్‌లో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. రంగ్‌పూర్ నగరంలో నివసిస్తున్న ఓ రిటైర్డ్ హిందూ టీచర్ కుటుంబాన్ని దుండగులు కిరాతకంగా హత్య చేశారు. డ్రగ్స్ తీసుకుంటున్న యువకులను అడ్డుకున్నందుకు వారు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

2 లో

వందేమాతరం అంటే

# హిందూ దేవతల పూజ కాదు: బాబా రాందేవ్




'వందేమాతరం' గీతం పూర్తి రూపంలో ఆలపించడంపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, యోగా గురు బాబా రాందేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ గీతంలోని సాహిత్యం హిందూ దేవతలైన దుర్గ, లక్ష్మి వంటి వారిని పూజించడం గురించి కాదని, కేవలం 'భారతమాత'కు చేసే ఆరాధన అని ఆయన ఆదివారం స్పష్టం చేశారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో

2 లో

# ఆత్మవిశ్వాసంతో మోకాళ్ల నొప్పులపై విజయం

**- ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ సి.విద్యాసాగర్ రెడ్డి**



కడప ఆగస్టు 23 (నేటి శుభోదయ న్యూస్) :ఆధునిక వైద్య సాంకేతికతకు రోగి ఆత్మవిశ్వాసం తోడైతే దీర్ఘకాలిక నొప్పులను సునాయాసంగా జయించవచ్చని ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ సి.విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు. పదేళ్ల క్రితం మోకాళ్ల కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకుని, ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో జీవిస్తున్న రోగుల 'ఆత్మీయ సమ్మేళనం' , ఆసుపత్రి 13వ వార్షికోత్సవం ఆదివారం స్థానిక విద్యా సాగర్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం తీవ్ర మోకాళ్ల నొప్పులతో అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న బాధితులు, నేడు స్వతంత్రంగా నడుస్తూ ఉత్సాహంగా జీవించడమే కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స విజయానికి నిదర్శనమని అన్నారు. ఆపరేషన్ అనగానే రోగుల్లో ఉండే భయాందోళనలను అధిగమించి, వైద్యులపై నమ్మకంతో శస్త్రచికిత్స చేయించుకున్న రోగుల సంకల్ప బలాన్ని ఆయన కొనియాడారు. కీళ్ల మార్పిడి అనంతరం క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ చేస్తూ, సరైన వైద్య నియమాలు పాటించడం వల్ల రోగులు పదేళ్లయినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆయన తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా, నొప్పులతో బాధపడే వారు ఆధునిక వైద్య విధానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోగుల రికవరీలో వెన్నంటి నిలిచిన ఫిజియోథెరపిస్టులు, నర్సింగ్ సిబ్బంది కుటుంబ సభ్యుల పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం, శస్త్రచికిత్స చేయించుకున్న పలువురు రోగులు మాట్లాడుతూ, పదేళ్ల క్రితం డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి చేసిన శస్త్రచికిత్స తమకు కొత్త జీవితాన్ని ప్రసాదించిందని, ప్రస్తుతం తమ పనులను తామే స్వయంగా చేసుకుంటూ ఆనందంగా ఉన్నామని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ లయన్ కె.చిన్నపరెడ్డి, డాక్టర్ ఎన్. శ్రీలక్ష్మి, డాక్టర్ ఆర్ రంగనాథ రెడ్డి, లయన్ ఎ.వెంకటసుబ్బయ్య, కె.సంజీవరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ప్రెసిడెంట్ గునిశెట్టి సాయికుమార్, కార్యదర్శి మహమూద్ బాషా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ ఎ.శివ శంకర్ రెడ్డి వైద్యులు, సిబ్బంది, రోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తీజ్ పండుగలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి

**-గిరిజన, బంజారా సంస్కృతికి ప్రతీకగా ఘనంగా తీజ్ వేడుకలు**




శేరిలింగంపల్లి, ఆగస్టు 23 (నేటి శుభోదయ న్యూస్): శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో గిరిజన, బంజారా (లంబాడీ) సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన పవిత్రమైన తీజ్ పండుగ వేడుకలలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. తండా ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఆమెకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. శ్రావణ మాసంలో బంజారా సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే "మొలకల పండుగ 'తీజ్' కు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. బంజారా మహిళలు సంప్రదాయ పద్ధతులలో మొలకలను పెంచుతూ, పూజలు నిర్వహించి పండుగను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాలు బంజారా సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా బొబ్బ నవతారెడ్డి తండా మహిళలు, యువత, పెద్దలతో కలిసి తీజ్ వేడుకలలో పాల్గొని సంప్రదాయాలను ఆసక్తిగా తిలకించారు. బంజారా సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. ఆధునిక కాలంలోనూ తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందిస్తున్న బంజారా సమాజాన్ని ఆమె అభినందించారు. తీజ్ పండుగ కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాకుండా.. బంజారా సమాజం ఐక్యత, మహిళల భక్తిశ్రద్ధలు, ప్రకృతితో ముడిపడిన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని నవతారెడ్డి పేర్కొన్నారు. తండాలలో నిర్వహించే ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత మరింత ప్రోత్సాహం అందించాలని ఆమె ఆకాంక్షించారు. తండా ప్రజలతో ఆత్మీయంగా మమేకమైన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, మహిళలు, పెద్దలు, యువతతో కలిసి పండుగ విశేషాలను పంచుకున్నారు. తీజ్ పండుగ సందర్భంగా తండాలో నెలకొన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం అందరినీ ఆకట్టుకుంది. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువత పాల్గొనడంతో వేడుకలు మరింత శోభాయమానంగా సాగాయి. స్థానికుల ఆహ్వానాన్ని స్వీకరించి తీజ్ వేడుకలలో పాల్గొన్న నవతారెడ్డికి తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్కృతి, సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ పండుగలో భాగస్వామ్యం కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## జపాన్‌లో మళ్లీ భూకంపం..

భూకంప ప్రకంపనల ధాటికి భవనాలు బలంగా ఊగిపోయాయి. ఈ ఘటనలో ఇబరాకి, చిబా, సైతామా ప్రిఫెక్చర్‌లలో పలువురు గాయపడినట్లు తెలిసింది. భూకంపం కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. టోక్యో-నరిటా విమానాశ్రయం మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఈశాన్య ప్రాంతాలకు వెళ్లే కొన్ని లోకల్ రైళ్ల రాకపోకల్లో జాప్యం జరిగింది. ఈ ఘటనపై ప్రధాని సనాయ్ తకైచి తక్షణమే స్పందించారు. నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని ఆమె కోరారు. గత నెలలో క్యుషులోని కుమామోటోలో 7.1 తీవ్రతతో సంభవించిన శక్తివంతమైన భూకంపం పెను విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో 38 మంది మరణించగా, 360 మందికి పైగా గాయపడ్డారు. అలాగే వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి.

## వందేమాతరం అంటే హిందూ దేవతల పూజ కాదు: బాబా రాందేవ్

రాందేవ్ మాట్లాడుతూ.. "మేము భారతమాతనే దుర్గగా, లక్ష్మిగా భావిస్తాం. ఆమే మా విశ్వాసం, మా జ్ఞానం, మా ఆలయం. వందేమాతరంలో దేవతలను, ఆలయాలను చూసేవారు మన సంస్కృతికి దూరమైన వారు. భారతమాత ఆరాధనను దేవతలతో ముడిపెట్టి ఒక మతానికి వ్యతిరేకమని చెప్పడం మేధో దివాళాకోరుతనం" అని అన్నారు. విద్యార్థుల నిరసనల గురించి ప్రస్తావిస్తూ, చిన్న పిల్లలను నిరసనల్లోకి లాగడాన్ని ఆయన తప్పుబట్టారు. "5, 10 ఏళ్ల పిల్లలను కూడా పోలీస్ స్టేషన్లను ముట్టడించాలని, ఎస్పీలు, డీఎంలను ఘెరావ్ చేయాలని ప్రోత్సహిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. అయితే, 18 ఏళు నిండిన వారు ఎక్కడ అన్యాయం జరిగినా తప్పక పోరాడాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుల దూషణలపైనా రాందేవ్ స్పందించారు. "షెడ్యూల్డ్ కులాలు లేదా తెగల వారిని అవమానించడం రాజ్యాంగ విరుద్ధమైనప్పుడు, బ్రాహ్మణులను దూషించడం కూడా ప్రజాస్వామ్యానికి విరుద్ధమే" అని పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని అమలు చేసిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీని ఆయన ప్రశంసించారు. ఇటీవల తన వ్యక్తిగత జీవితంపై వ్యాఖ్యలు చేయవద్దని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన సూచనపై రాందేవ్ స్పందిస్తూ.. "స్వామి రాందేవ్ ఎవరో, ఆయన సేవ ఏంటో ఈ దేశ ప్రజలకు తెలుసు. అందువల్ల, అలాంటి స్థాయి వ్యక్తుల గురించి నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు" అని అన్నారు.

## బంగ్లాదేశ్‌లో దారుణం రిటైర్డ్ హిందూ టీచర్ కుటుంబం హత్య

వివరాల్లోకి వెళితే, రంగ్‌పూర్ నగరంలోని దాస్‌పారా ప్రాంతంలో రిటైర్డ్ టీచర్ గణపతి చక్రవర్తి (65) తన కుటుంబంతో నివసిస్తున్నారు. ఆయన భార్య ప్రీతిలత (50), కుమార్తె అగామి చక్రవర్తి (23), కుమారుడు ప్రియం చక్రవర్తి (12) ఉన్నారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, గురువారం రాత్రి ఇద్దరు యువకులు డ్రగ్స్ తీసుకునేందుకు పక్క భవనం మీదుగా గణపతి ఇంటి పైకప్పుపైకి వచ్చారు. శబ్దం విని మేడపైకి వెళ్లిన గణపతి వారిని ప్రశ్నించడంతో గొడవ మొదలైంది. ఈ క్రమంలో నిందితులు ఓ తువ్వాలుతో ఆయన గొంతు నులిమి చంపేశారు. ఆ తర్వాత పైకి వచ్చిన గణపతి భార్య ప్రీతిలతను కూడా ఓ వస్త్రంతో గొంతు బిగించి హత్య చేశారు. అనంతరం కిందకు వెళ్లి వారి కుమార్తె, కుమారుడిని కూడా దారుణంగా హతమార్చారు. గురువారం నుంచి కుటుంబ సభ్యుల ఫోన్లు స్విచాఫ్ రావడంతో అనుమానం వచ్చిన బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం రాత్రి 11:30 గంటల సమయంలో పోలీసులు ఇంటి తాళాలు పగలగొట్టి చూడగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. గణపతి మృతదేహం ఇంటి పైకప్పుపైనా, భార్య, కుమార్తె మృతదేహాలు మెట్లపైనా, కుమారుడి మృతదేహం మంచం కింద పడి ఉన్నాయి. గణపతి చక్రవర్తి స్థానిక జిల్లా స్కూల్‌లో టీచర్‌గా పనిచేసి గతేడాది డిసెంబర్‌లో రిటైర్ అయ్యారు. ఆయన కుమార్తె ఇంగ్లీషులో మాస్టర్స్ పూర్తి చేయగా, కుమారుడు 5వ తరగతి చదువుతున్నాడు. గణపతికి ఎవరితోనూ శత్రుత్వం లేదని, ఆయన చాలా మంచివారని బంధువులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ముగ్ధో, సిద్ధార్థ అనే ఇద్దరు బంధువులను అరెస్టు చేసి విచారిస్తున్నారు.

## ఏపీ లిక్కర్ రవాణా స్కాం

నిందితులు అరెస్ట్ కాగా, తాజాగా కారుమూరి అరెస్ట్‌తో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఇటీవల కారుమూరి నాగేశ్వరరావు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. జూలై 29న ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ స్కామ్ విలువ రూ.350 కోట్లకు పైగా ఉందని వ్యాఖ్యానిస్తూ, కస్టోడియల్ విచారణ అవసరమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఈడీ అధికారులు కారుమూరిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

**ఏమిటీ మద్యం స్కామ్?**

గత ప్రభుత్వ హయాంలో ఏపీలో మద్యం రవాణా టెండర్ల ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగాయన్నది ప్రధాన ఆరోపణ. టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్స్ వంటి సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారని ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. మార్కెట్ రేట్ల కన్నా ఎక్కువ ధరకు కాంట్రాక్టులు కట్టబెట్టడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ విచారణ కొనసాగిస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో రాజ్ కెసిరెడ్డి, అప్పటి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి కీలకపాత్ర పోషించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఈ సిండికేట్‌లో మాజీ మంత్రికారుమూరి,ఆయన కుమారుడు సునీల్ కుమార్‌కు కూడావాటా ఉందని,వారి కుటుంబానికి సుమారు రూ.10 కోట్లకు పైగా ముడుపులుఅందినట్లు దర్యాప్తు సంస్థఅనుమానిస్తోంది. ఈ కేసులో భాగంగా జూన్ నెలలో ఈడీ విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. మొదట రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలను అరెస్ట్ చేసింది. అనంతరంకారుమూరినాగేశ్వరరావు కుమారుడుసునీల్ కుమార్‌ను కూడా అదుపులోకి తీసుకుంది. ఇప్పుడు మాజీ మంత్రి కారుమూరిని కూడా అరెస్ట్ చేయడంతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం కానుంది.

## ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం

బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025-26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. 'మనబడి నాడు-నేడు' కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## అమెరికా పర్యటన రద్దు..

హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తర్వాత సంబంధిత అన్ని విషయాలపై మాట్లాడతాను" అని రేవంత్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

**కేంద్రం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం**

అంతకుముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాలకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రులు చేసే పర్యటనలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. కేంద్రం పక్షపాత వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. "కేంద్రానికి నచ్చిన వారికి అనుమతులు ఇవ్వడం, ఇతరులకు నిరాకరించడం సరైంది కాదు. అమెరికాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్నారైలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారిని కలిసి తమ రాష్ట్రాల్లో పరిశ్రమలు పెట్టాలని, పెట్టుబడులు తీసుకురావాలని ముఖ్యమంత్రులు ఆహ్వానిస్తారు. ఈ పర్యటనల ద్వారా వచ్చే పెట్టుబడులు కేవలం రాష్ట్రానికే కాక, దేశానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. అలాంటి కీలకమైన పర్యటనను అడ్డుకోవడం ద్వారా కేంద్రం దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోంది" అని ఖర్గే వ్యాఖ్యానించారు. లండన్ నుంచి రేవంత్ రెడ్డి నేరుగా హైదరాబాద్‌కు రానుండటంతో, ఆయన తిరిగి వచ్చాక ఈ వివాదంపై ఏ విధంగా స్పందిస్తారనేది రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. ఈ ఘటన కాంగ్రెస్, బీజేపీ మధ్య మరో రాజకీయ ఘర్షణకు దారితీసింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. రుతుపవన ద్రోణి కూడా ఈ అల్పపీడన ప్రాంతం మీదుగా కొనసాగుతుండటంతో దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తీరప్రాంత ప్రజలు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

## ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంపై ఆందోళన

కెప్టెన్లు మూడు ప్రధాన డిమాండ్లను ప్రస్తావించారు.

1. సుప్రీంకోర్టు ఆదేశించినట్టుగా, ఇమ్రాన్ వ్యక్తిగత వైద్యులతో కూడిన స్వతంత్ర బోర్డుతో పూర్తిస్థాయి ఆరోగ్య పరీక్షలు జరిపించాలి.
2. వారానికోసారి కుటుంబ సభ్యులతో సమావేశానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా అనుమతించాలి.
3. వైద్య పరీక్షల అనంతరం బోర్డు సూచించిన చికిత్సను తక్షణమే అందించాలి.

ఆరు నెలల క్రితం 14 మంది కెప్టెన్లు ఇలాంటి లేఖ రాయగా, ఇప్పుడు 21 మంది కెప్టెన్లు తమ గళం వినిపించారు. ఆస్ట్రేలియాకు చెందిన అలెన్ బోర్డర్, గ్రెగ్ చాపెల్, స్టీవ్ వా, ఇంగ్లండ్‌కు చెందిన మైఖేల్ అథర్టన్, వెస్టిండీస్ దిగ్గజం సర్ క్లైవ్ లాయిడ్, శ్రీలంక మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ వంటి ప్రముఖులు ఈ లేఖపై సంతకాలు చేశారు. "ఈ సమస్య త్వరగా పరిష్కారమవుతుందని, ఇమ్రాన్ ఖాన్‌కు తగిన గౌరవం దక్కుతుందని ఆశిస్తున్నాం. యువర్స్ ఇన్ క్రికెట్" అంటూ లేఖను ముగించారు.

**సంతకాలు చేసిన మాజీ కెప్టెన్లు వీరే...**

మైకేల్ అథర్టన్, అలెక్స్ బ్లాక్‌వెల్, అలన్ బోర్డర్, మైకేల్ బ్రియర్లీ, గ్రెగ్ చాపెల్, ఇయాన్ చాపెల్, బెలిండా క్లార్క్, అలిస్టర్ కుక్, సునీల్ గవాస్కర్, లీ జెర్మాన్, ఆడమ్ గిల్‌క్రిస్ట్, డేవిడ్ గోవర్, కిమ్ హ్యూస్, నాసిర్ హుస్సేన్, సర్ క్లైవ్ లాయిడ్, కపిల్ దేవ్, అర్జున రణతుంగ, ఆండ్రూ స్ట్రాస్, దిలీప్ వెంగ్‌సర్కార్, స్టీఫెన్ వా, జాన్ రైట్.

# ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా

**దేశభక్తి, నిర్భయ నాయకత్వం నేటి తరానికి ఆదర్శం: మున్సిపల్ కమిషనర్‌లి-**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 23; నేటి శుభోదయ మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రముఖ న్యాయవాదిగా, ప్రజా నాయకుడిగా స్వాతంత్ర్యోద్యమంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి లి"ఆంధ్ర కేసరి"లిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రకాశం పంతులు మద్రాస్ ప్రెసిడెన్సీకి ముఖ్యమంత్రిగా, అనంతరం ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలందించి ప్రజా సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రకాశం జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగిందని, విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి కూడా ఆయన పేరు పెట్టి ఆయన సేవలను స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రకాశం పంతులు గారి ధైర్యం, దేశభక్తి, నిస్వార్ధ ప్రజాసేవ, నిజాయితీ, నిర్భయ నాయకత్వం నేటి తరానికి ఆదర్శప్రాయమని కమిషనర్ అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లచ్చిగూడంలో మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం : యం. ఈ. ఓ. వెంకటేశ్వర్లు



చింతూరు, ఆగష్టు 23, నేటి శుభోదయ : పోలవరం జిల్లా, చింతూరు మండలం, లచ్చిగూడం గ్రామం లోని ఎంపీపీస్ లచ్చిగూడం పాఠశాల లో పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సమారిటన్స్ ఫర్ ది నేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో పాఠశాలలో రెండు బాత్‌రూమ్‌ల నిర్మాణం, నీటి సౌకర్యం, పాఠశాల భవనం మైనర్ రిపేర్స్, పెయింటింగ్ మరియు ఆర్ట్‌వర్క్ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ భాగస్వామ్యం కూడా ఉందని తెలిపారు . మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు నాలుగు నెలల క్రితం పాఠశాల అవసరాలను సంస్థ దృష్టికి తీసుకురావడంతో, అవసరాలను పరిశీలించి ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. శనివారం జరిగిన కార్యక్రమంలో సమారిటన్స్ ఫర్ ది నేషన్ వ్యవస్థాపకులు పి. రామ్‌కుమార్ , యం ఈ ఓ వెంకటేశ్వర్లు , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, సిబ్బంది, సంస్థ వాలంటీర్ టీమ్ పాల్గొన్నారు. గత ఐదేళ్లుగా ప్రాజెక్ట్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారుల సహకారం, సూచనలతో చింతూరు డివిజన్‌లో 8కి పైగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను సమారిటన్స్ ఫర్ ది నేషన్ చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరియు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడమే మా ప్రధాన లక్ష్యమని తెలిపారు . ఈ దిశగా భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

రెంటచింతల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 23 ; నేటిశుభోదయ రెంటచింతల: మండల పరిధిలోని పాలువాయి జంక్షన్‌లో కొలువుదీరిన శ్రీ ప్రసన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో 12వ వార్షిక మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా కుంభాభిషేకం, విశేష హోమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని భారీ స్వామివారి విగ్రహానికి 12 నదుల నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో మహా



అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, పాలువాయి సొసైటీ అధ్యక్షులు



అల్లం బ్రహ్మారెడ్డి, సాగునీటి పంపిణీ సంఘాల కమిటీ చైర్మన్ పోట్ల నరసింహారావు, టీడీపీ నాయకులు హనిమిరెడ్డి, సర్వేశ్వరరెడ్డి, ప్రభురాజు, రామకృష్ణ, లింగా మాధవరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# గుంటూరు రోడ్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 23;నేటి శుభోదయ:మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్డులో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ "గ్రీన్ మాచర్ల--స్వచ్ఛ మాచర్ల" సంకల్పంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు 15 రోజుల క్రితం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ ఆధ్వర్యంలో గుంటూరు రోడ్డులోని కోర్టు నుంచి మార్కెట్ యార్డు వరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆదివారం బాగా లేని మొక్కలను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటారు. మొక్కలకు రక్షణగా కర్రలను ఏర్పాటు చేసి, మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు సహకారంతో మున్సిపల్ వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని అందించారు. "మానవ సేవయే మాధవ సేవ" అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో, "పరిశుభ్రతలోనే పరమాత్ముడు ఉన్నాడు" అన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గోవిందరెడ్డి తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 6 గంట ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవభారత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం







చింతూరు, ఆగష్టు 23, నేటి శుభోదయ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మణిమాల తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్, భౌతిక శాస్త్ర విభాగాధిపతి ముల్లి శేఖర్ మాట్లాడుతూ భారతదేశం తన చారిత్రాత్మక చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్‌ను మూడవ వార్షికంగా జరుపుకుంటూ,2026 ఆగస్టు 23 న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ప్రతి ఏటా జరుపుకోవాలని, 2023లో న్న శివ శక్తి పాయింట్ వద్ద విజయవంతం చేశారని దీనివలన భవిష్యత్తులో టెక్నాలజీ పరంగా ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వై.పద్మ మాట్లాడుతూ 2026 దృష్టి/థీమ్: నాయకత్వం హైలైట్ చేసిన "విక్షత్ భారత్ దిశగా - ఆవిష్కరణ, సహకారం మరియు ప్రపంచ అంతరిక్ష నాయకత్వం కోసం ఆకాంక్ష" అనే దార్శనికత ద్వారా మార్గనిర్దేశం చేయబడిందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన పెంపొందించుటకు పోస్టర్ పెయింటింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ప్రధమ,ద్వితీయ మరియు తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ జి.జాన్సీ, ఆర్. మౌనిక, జి. సాయికుమార్, కె. లక్ష్మీ ప్రసన్న, కె. కీర్తి, ఆర్. కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన శ్రేణులు సిద్ధం

**- చింతూరు మండలంలోని 18 పంచాయతీలు, 12 ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సన్నద్ధత--- పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేసిన నాయకులు**

చింతూరు, ఆగష్టు 23, నేటి శుభోదయ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొని చింతూరు మండలంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు సమావేశమయ్యారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలు, 12 ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గ వీర మహిళ తీగల కవిత మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు, ంతూరు మండల అధ్యక్షులు మడివి రాజు మాట్లాడుతూ, పోటీ చేసే ప్రతి స్థానంలో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగి ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించాలని సూచించారు. మండల ఉపాధ్యక్షులు తీగల రవి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. కొత్త ఓటర్ల జాబితాలు పంచాయతీ సచివాలయాల వద్ద అందుబాటులో ఉన్నందున పార్టీ శ్రేణులు వాటిని పరిశీలించి ఎన్నికల సన్నద్ధతపై దృష్టి సారించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతూరు మండలంలోని అన్ని గ్రామాల్లో జనసేన బలాన్ని పెంచుతూ, పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జనసేన



వీర మహిళ తీగల కవిత, సీనియర్ నాయకులు పెయ్యల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి జనసైనికుడు, వీర మహిళ సమిష్టిగా పనిచేసి ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన మండల ప్రధాన కార్యదర్శి బేడే సతీష్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేస్తే చింతూరు మండలంలో జనసేన మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకులు పెయ్యల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పదవుల కోసం కాకుండా పార్టీ బలోపేతం, ప్రజాసేవ లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని పటిష్టం చేసి ఎన్నికల్లో విజయానికి సమష్టి కృషి అవసరమని తెలిపారు. చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు మాట్లాడుతూ, పోటీ చేసే ప్రతి స్థానంలో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు,



కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగి ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించాలని సూచించారు. మండల ఉపాధ్యక్షులు తీగల రవి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. కొత్త ఓటర్ల జాబితాలు పంచాయతీ సచివాలయాల ఉన్నందున పార్టీ శ్రేణులు వాటిని పరిశీలించి ఎన్నికల సన్నద్ధతపై దృష్టి సారించాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతూరు మండలంలోని అన్ని గ్రామాల్లో జనసేన బలాన్ని పెంచుతూ, పోటీ చేసే ప్రతి స్థానంలో విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జనసేన వీర మహిళ తీగల కవిత, సీనియర్ నాయకులు పెయ్యల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు మడివి రాజు, మండల ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శ బేడే సతీష్, కారం దుర్గారావు, ఉయ్యిక వెంకటేష్, కార్యదర్శులు పయ్యాల ప్రవీణ్, సతీష్, బాబూదిన్, కారం కిరణ్, కలముల రమణారావు, మడివి రవి, శ్యామల హనుమంతరావు, ముచ్చిక శివ, సోడి వెంకట్, ముర్రం నాగయ్య, షేక్ సమీర్, పొడియం నాగార్జునతో పాటు పంచాయతీ అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# నేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..

**-జిల్లా ఇంచార్జ్ కలెక్టరు ఎం నవీన్**



మచిలీపట్నం: ఆగస్టు 23 నేటి శుభోదయ : ఈ నెల 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఎం. నవీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక-కార్యక్రమం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా ఎవవసెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్టీవో కార్యాలయంలోసరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు ఎవవసెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఇంచార్జ్ కలెక్టర్ కోరారు.

# చెట్టును ఢీకొట్టిన పోలీసు వాహనం

**--- బ్రేకులు ఫెయిల్--- కానిస్టేబుల్ మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు**

విజయనగరం, ఆగష్టు 23, నేటి శుభోదయ : పోలీసు వాహనం బోల్తా పడి ఓ కానిస్టేబుల్ మృతిచెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. విజయనగరం జిల్లా కొండకరకాం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ కేసు దర్యాప్తు కోసం విజయనగరం రూరల్ పోలీసులు జీపులో ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి కొండకరకాం వెళ్తున్నారు. ఈ క్రమంలో కొండకరకాం ఘాట్ వద్ద బ్రేకులు ఫెయిల్ కావడంతో జీపు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. వాహనంలో ప్రయాణిస్తున్న ఎస్సై అశోక్‌కుమార్, కానిస్టేబుళ్లు నాగేంద్ర, వెంకటరమణ, డ్రైవర్ రాజాబాబుకు తీవ్రగాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వెంకట రమణ (49) మృతిచెందారు. చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు.



# రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తామని చంద్రబాబు అంటున్నారు

**- పండ్ల తోటలు ఎండిపోతుంటే ప్రభుత్వం ఏమి చేస్తోంది -నీటి సమస్యపై కాల్వ శ్రీనివాసులు మాత్రమే మాట్లాడారు మిగతా ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారు -కరువు సీమ గురించి ఆలోచించే బి బాధ్యత ఎవరికీ లేదా?-ఇప్పటికే రెండేళ్ల వ్యవధిలో 200 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు -శ్రీశైలం నుంచి రాయలసీమకు ఎక్కువ నీటిని తీసుకొచ్చేలా చర్యలు తీసుకోండి- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**




అనంత పురం బ్యూరో ఆగస్టు 23 నేటి శుభోదయ ఎల్‌నినో ప్రభావం ఆగస్టుకు తగ్గిపోతుందని అంతా అనుకున్నారు. కానీ ఇది సూపర్ ఎల్‌నినో అని, ఏడాది అంతా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రభుత్వం ఎల్‌నినోపై ప్రచారం చేయడమే గానీ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో విఫలమైంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగు, సాగునీటితో పాటు పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉండనుంది. గత ఖరీఫ్‌లో కూడా పంటల సాగు తగ్గిపోవడంతో ప్రస్తుతం పశుగ్రాసానికి ఇబ్బందులు వస్తున్నాయి. ఏ గ్రామంలోనూ గడ్డివాములు కనిపించని పరిస్థితి వచ్చింది. ఇప్పటికే మార్కెట్ యార్డులకు పశుసంపద తరలిపోతోంది. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే జిల్లాల్లో మనది రెండోది. గతంలో ఈ ప్రాంతంలో డొక్కల కరువు వచ్చింది. మళ్లీ అలాంటి పరిస్థితులు వచ్చేలా ఉంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో అనంతపురం జిల్లాలో 45 శాతం లోటు వర్షపాతం, శ్రీసత్యసాయి జిల్లాలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైంది. అనంతపురం జిల్లాలో 55 శాతం, సత్యసాయి జిల్లాలో 45 శాతం మాత్రమే పంటలు సాగులోకి వచ్చాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు కూడా వాడుముఖం పడుతున్నాయని కొన్ని చోట్ల ఎండిపోతున్నాయనీ వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీ వద్ద ఉన్న వైసీపీ కార్యాలయంలో అనంత వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. తుంగభద్ర డ్యాం నుంచి జిల్లాకు 27 టీఎంసీలు రావాల్సి ఉంటే ఈ ఏడాది 16 టీఎంసీలు మాత్రమే అని చెబుతున్నారు. శ్రీశైలంలో ప్రస్తుతం 167 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. పరిస్థితి ఆశాజనకంగా ఉన్నా రాయలసీమకు తగినన్ని నీళ్లు తీసుకురావడంలో విఫలం అవుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ రాయలసీమ, కోస్తాకు ఆయువుపట్టు. ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలి. కానీ రాయలసీమను గాలికి వదిలేస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్యేలంతా అధికార పార్టీ వాళ్లే. ఎవరూ నీటి సమస్య, పంటల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. తుంగభద్ర నుంచి 16 టీఎంసీలు, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా 4 టీఎంసీలు వస్తాయని చెబుతున్నారు. హంద్రీనీవాకు ఏడాదిలో 3800 కోట్లు ఖర్చు చేశాం.. 3850 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచాం అని ప్రభుత్వం చెబుతున్నా పరిస్థితి అలా లేదు. కేవలం 2800--3000 క్యూసెక్కులకే వస్తున్నాయి. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం 40 వేల క్యూసెక్కులకు ఉన్నా కేవలం 7000 క్యూసెక్కులే వదులుతున్నారు. రాయలసీమ పరిస్థితి ఇలా ఉంటే తెలంగాణ మాత్రం నీటిని తరలించుకుపోతోంది. శ్రీశైలంలో ఇలాగే పరిస్థితి కొనసాగితే మరో పది రోజుల్లో నీళ్లు ఖాళీ అవుతాయి. గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా పోలవరం కుడి కాలువలోకి పంపి.. ఆ నీటిని కృష్ణా డెల్టాకు, ఆ తర్వాత ప్రకారం బ్యారేజీకి పంపుతాం.. తద్వారా కృష్ణా జలాలను రాయలసీమకు పంపుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా 27 టీఎంసీలను డ్రా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీశైలం నుంచి మళ్లీ కృష్ణా జలాలను అక్కడికి తీసుకెళ్తే రాయలసీమ పరిస్థితి ఏంటి? అనంతపురం జిల్లాలో సాగు కోసం నీటిని వాడుకుంటే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. గస్తీలు పెడుతున్నారు. కర్ణాటకలో ఆరుతడి పంటలకు నీళ్లు అందిస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం హెచ్‌ఎల్‌సీ కింద పంటలు వద్దు.. హంద్రీనీవా నీటిని వాడుకోవద్దు అంటున్నారు. సాగుకు అవసరం మేరకు నీటిని ఎలా వాడుకోవాలో కనీసం ఆలోచన చేయరా? రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తామని చంద్రబాబు అంటున్నారు. ముందుగా పండ్ల తోటలను కాపాడు స్వామీ అని చంద్రబాబును కోరుతున్నాం. మరో రెండు నెలలు ఇదే పరిస్థితి కొనసాగితే చెట్లకు ట్యాంకర్లతో నీటిని పెట్టాల్సి వస్తుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించి సీఎంను కలవాలి. రాయలసీమకు ఎక్కువగా నీరు విడుదల చేయాలని కోరాలి. కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు ఈ విషయంలో ఏమీ చేయలేరు. నీటి సమస్యపై కాలవ శ్రీనివాసులు మాత్రమే మాట్లాడారు. మిగిలిన వాళ్లకు బాధ్యత లేదా? ఉరవకొండ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు, ధర్మవరం పరిధిలో హెచ్‌ఎల్‌సీ నీళ్లు అవసరం అవుతాయి. అలాంటప్పుడు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలుగా మీరు మాట్లాడలేరా? చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా గత ఏడాది 52 టీఎంసీలు తెచ్చామంటున్నారు. అందులో 25 టీఎంసీల వరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే వాడామని అంటున్నారు. మార్చిలో హంద్రీనీవా ద్వారా నీటి విడుదల ఆగింది. మరి వచ్చిన నీళ్లన్నీ ఎక్కడకు వెళ్లాయి? రూ.3800 కోట్లతో హంద్రీనీవా సామర్థ్యం పెంచాం. 3850 క్యూసెక్కులు తెస్తున్నాం అంటున్నారు. కానీ ఈ రోజుకీ 12పంపులు ఆడడం లేదు. మరి 3850 క్యూసెక్కులకు ఎలా తీసుకొస్తున్నారు? హంద్రీనీవా ద్వారా 3850 క్యూసెక్కులను ఎందుకు తీసుకురావడం లేదు? పోతిరెడ్డిపాడు ద్వారా 40 వేల క్యూసెక్కులను కాకుండా 7 వేలకే ఎందుకు పరిమితం అవుతున్నారు? ఈ రెండు ప్రాజెక్టుల సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేయాలి. కరువు సీమ గురించి ఆలోంచిచే బాధ్యత ఎవరికీ లేదా? హెచ్ఎల్ఎంసీ, నార్త్ కెనాల్, సౌత్‌కెనాల్, జీబీజీ కింద 80 వేల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగయ్యాయి. కనీసం ఆ పంటలకు నీరు అందిస్తే రైతులు, పశువులకు గ్రాసం కోసం ప్రయోజనం చేకూరుతుంది. హంద్రీనీవా ద్వారా 25 టీఎంసీలు తీసుకువచ్చేందుకు ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా సీఎంను కలవండి. ఉద్యాన పంటలు ఎండిపోకుండా రక్షక తడులు అందించండి. వీబీజీరాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి. పశుగ్రాసం కొరత రాకుండా ఉండేందుకు ఇప్పటికే బోర్లు ఉన్న రైతులకు పరిహారం అందజేసి అక్కడ పశుగ్రాసం పెంచండి. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. చాలా మంది రైతులు అన్నీ సిద్ధం చేసుకుని పంటలు వేయలేదు. ఆ రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రకారం బ్యారేజీకి పంపుతాం.. తద్వారా కృష్ణా జలాలను రాయలసీమకు పంపుతామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గోదావరి నుంచి పట్టిసీమ ద్వారా 27 టీఎంసీలను డ్రా చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో శ్రీశైలం నుంచి మళ్లీ కృష్ణా జలాలను అక్కడికి తీసుకెళ్తే రాయలసీమ పరిస్థితి ఏంటి? అనంతపురం జిల్లాలో సాగు కోసం నీటిని వాడుకుంటే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. గస్తీలు పెడుతున్నారు. కర్ణాటకలో ఆరుతడి పంటలకు నీళ్లు అందిస్తున్నారు. కానీ ఇక్కడ మాత్రం హెచ్‌ఎల్‌సీ కింద పంటలు వద్దు.. హంద్రీనీవా నీటిని వాడుకోవద్దు అంటున్నారు. సాగుకు అవసరం మేరకు నీటిని ఎలా వాడుకోవాలో కనీసం ఆలోచన చేయరా? రాయలసీమను హార్టికల్చర్ హబ్ చేస్తామని చంద్రబాబు అంటున్నారు. ముందుగా పండ్ల తోటలను కాపాడు స్వామీ అని చంద్రబాబును కోరుతున్నాం. మరో రెండు నెలలు ఇదే పరిస్థితి కొనసాగితే చెట్లకు ట్యాంకర్లతో నీటిని పెట్టాల్సి వస్తుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించి సీఎంను కలవాలి. రాయలసీమకు ఎక్కువగా నీరు విడుదల చేయాలని కోరాలి. మిగిలిన వాళ్లకు బాధ్యత లేదా? ఉరవకొండ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు, ధర్మవరం పరిధిలో హెచ్‌ఎల్‌సీ నీళ్లు అవసరం అవుతాయి. అలాంటప్పుడు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలుగా మీరు మాట్లాడలేరా? చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా గత ఏడాది 52బీమా ఇస్తామన్న భరోసాను ఇవ్వండి. జిల్లాలో మళ్లీ వలసలు కొనసాగకుండా చర్యలు తీసుకోండి. ఇప్పటికే రెండేళ్ల వ్యవధిలో 200 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కుటుంబాలకు పరిహారం అందజేండి. శ్రీశైలం నుంచి రాయలసీమకు ఎక్కువ నీటిని తీసుకొచ్చేలా చర్యలు తీసుకోండి.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి





అనంత పురం ఆగస్టు 23 నేటి శుభోదయ రాప్తాడు నియోజకవర్గంలోని వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి రూరల్ మండలం పాపంపేట గ్రామానికి చెందిన దూదేకుల లాలెప్ప నూతన గృహ ప్రవేశానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## వేమారెడ్డి పల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణోత్సవం

**-వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి -దేవాలయ అభివృద్ధికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే పల్లె సింధూరా**



అనంత పురం బ్యూరో ఆగస్టు 23 నేటి శుభోదయ వేమారెడ్డి పల్లిలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి, టీడీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వేమారెడ్డి పల్లికి చేరుకోగానే గ్రామస్తులు, భక్తులు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తరపున దేవాలయ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పల్లె కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, బాలు ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్దల ప్రవీణగోపీనాథ్ రెడ్డి, నిజాం, కంచి సురేష్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పీట్లా సుధాకర్ , మనోహర్ , నాగరాజు ,సోమనాథ్ రెడ్డి ,అంజనప్ప , మాజీ కన్వీనర్ రాజారెడ్డి, జాకీర్, రామాంజనేయులు, గంగాద్రి, చికెన్ షాను , గంటా శ్రీనివాసులు ,రామాంజీ , మలక భాస్కర్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ , శరత్ కుమార్ రెడ్డి ,హనుమంత రెడ్డి ,రంగారెడ్డి , బాధపడుతున్న టీడీపీ నాయకులు ఎస్ వి టి రాజా రెడ్డి నీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మాజీ మంత్రి తోపాటు టీడీపీ నాయకులు కొత్త చెరువు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ప్రేమానాథ్ రెడ్డి , ఎస్టీ నాయకులు సోమల నాయక్ ,శ్రీనివాస్ నాయక్ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లాపల్లవి





అనంత పురం ఆగస్టు 23 నేటి శుభోదయ: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు. అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను చైర్ పర్సన్ పరిశీలించి అనంతరం రైతులతో చర్చించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతోంద న్నారు. ప్రతి ఏటా రైతులకు 20 వేల చొప్పున రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయడం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు కేవలం 7వేల నుండి 9 వేల రూపాయ లు మాత్రమే అందేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు ఉచితంగా డ్రిప్పులు ,స్టింకర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ పథకాలను మొదట ప్రవేశపెట్టింది టిడిపి నే అన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లా పల్లవి తనఇద్దరు కుమారులతో, కలిసి మార్కెట్యార్డ్లో రైతులకు ఉచితంగా భోజనాలు వడ్డించి, వారితో ఆప్యా యంగా పలకరించారు. వారితో కాసేపు ముచ్చటించారు.

## గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహణ

ఖమ్మం, ఆగష్టు 23, నేటి శుభోదయ: గంగపుత్ర సంఘం, జూబ్లీ పుర, సారధి నగర్ వారి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కొనసాగుతున్న ఆనవాయితీ, సంప్రదాయాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఈ బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, నెత్తిన బోనాలను ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా బయలుదేరారు. యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని మేళతాళాలు, డప్పు చప్పుళ్లతో జూబ్లీ పుర, సారధి నగర్ పురవీధుల్లో ఉత్సాహభరితంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణలతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం ఊరేగింపు ముత్యాలమ్మ గుడి సెంటర్‌కు చేరుకోగా మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జూబ్లీ పుర--సారధి నగర్ అధ్యక్షులు కన్నం రమేష్, ప్రధాన కార్యదర్శి గోధుమల శ్రీనివాసరావు, కోశాధికారి సోమనబోయిన కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రత్యేకంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో పండుగలను నిర్వహించుకోవాలని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో జూబ్లీ పుర, సారధి నగర్ ప్రాంతాలతో పాటు ఖమ్మం నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి ఇంట అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, నగర అధ్యక్షులు చేతి కృష్ణ, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, మాజీ కౌన్సిలర్స్ వంగాల వెంకట్, సింగం అంజయ్య, నాయకులు గోధుమల ఉపేందర్, కన్నం రాజేందర్, వడ్డెబోయిన బిక్షపతి,చేతి శ్రీనివాస్, నరుగుల ఆనంద్, కన్నం రవీందర్, పూజారి రాజు, సోమనబోయిన సత్యం, అంబటి రఘుబాబు, నరుగుల రవికుమార్, కన్నం నరేందర్, నరుగుల బలరాం శంకర్, కన్నం చంద్రశేఖర్ , డోలి ప్రేమ్ సాగర్, సింగారపు త్రినాథ్, మైస కుమారస్వామి, తవిడబోయిన వీరేంద్ర, తవిడ బోయిన శ్రీనివాస్, పూజారి రాజు, టుంగుటూరి నర్సింగరావు, నరుగుల రాజేష్, కన్నం రాము, వంగల రోహిత్ తదితరులు పాల్గొన్నారు. బోనాల వేడుకల్లో మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జూబ్లీ పుర--సారధి నగర్ ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. భక్తుల సంతోషోత్సాహాల మధ్య ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలు ఘనంగా ముగిశాయి.



## తెదేపాలో చేరిన సి ఆర్ ఎల్ టి ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగ సతీష్ గౌడ్



గంగవరం ఆగస్టు 23 నేటి శుభోదయ: తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పనిచేసే ప్రతి ఒక్క కార్యకర్తకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. ఆదివారం గంగవరం మండలం నెల్లిపూడి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి సౌజన్యంతో తెదేపాలో చేరికలు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా సి ఆర్ ఎల్ టి ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగ సతీష్ గౌడ్ తమ అనుచరులతో కలిసి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, మాజీ ఎమ్మెల్యే తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వంతల రాజేశ్వరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.?కొత్తగా చేరిన వారు స్థానిక నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ ప్రజాక్షేత్రంలో చురుగ్గా పాల్గొనాలి.?ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మండల స్థాయిలో పరిష్కారం కాని ప్రజా సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.?క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.?అనంతరం, నూతనంగా పార్టీలో ?మండల స్థాయిలో పరిష్కారం కాని ప్రజా సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలనిచేరిన సి ఆర్ ఎల్ టి ఫౌండేషన్ చైర్మన్ బుడ్డిగ సతీష్ గౌడ్ స్థానిక నాయకులకు పూలబోకేలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా సూర్యోపాసన సేవ




విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో ఆదివారం ఉదయం సూర్యోపాసన సేవ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. లోక కల్యాణార్థం, భక్తుల క్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులందరూ పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు అరుణ పారాయణం, మహాసౌర పారాయణం, సూర్య అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు చేశారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకార సూర్యోపాసన వల్ల ఆరోగ్యం, తేజస్సు, మానసిక ప్రశాంతత లభిస్తాయని పండితులు తెలిపారు. ముఖ్యంగా ఆదివారం సూర్యుడికి ప్రీతికరమైన రోజు భక్తుల క్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులందరూ పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు అరుణ పారాయణం, మహాసౌర పారాయణం, సూర్య అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు చేశారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకార సూర్యోపాసన వల్ల ఆరోగ్యం, తేజస్సు, మానసిక ప్రశాంతత లభిస్తాయని పండితులు తెలిపారు. ముఖ్యంగా కావడంతో ఈ సేవకు విశేష ప్రాధాన్యత ఉంది. సూర్యోపాసన అనంతర కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక హారతులు సమర్పించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సూర్యోపాసన వంటి ఆర్జిత సేవల్లో పాల్గొనాలనుకునే భక్తులు ముందస్తుగా అధికారిక మనమిత్ర వాట్సాప్ సేవలు పారాయణం, మహాసౌర పారాయణం, సూర్య అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు చేశారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకార సూర్యోపాసన వల్ల ఆరోగ్యం, తేజస్సు, మానసికద్వారా లేదా దేవస్థానం కౌంటర్ల వద్ద టికెట్లు పొందవచ్చు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులందరూ పాల్గొని శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలుదేవస్థానం అధికారులు, అర్చక బృందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆదిత్యుని కృపకు పాత్రులయ్యారు.

## ఆగస్టు 27న టిజిఈజేఏసి మహాధర్నాను విజయవంతం చేయాలి

**- ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్య ఉద్యమానికి ఖమ్మం జిల్లా నుంచి సంపూర్ణ మద్దతు**





ఖమ్మం, ఆగష్టు 23, నేటి శుభోదయ : ఆగస్టు 27న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న టిజిఈజేఏసి మహాధర్నాను విజయవంతం చేయాలని టిజిఈజేఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్, టిజిఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. టిజిఈజేఏసి ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని టిఎన్జీఓస్ భవన్‌లో అన్ని ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్ సంఘాలు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిజిఈజేఏసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగ సంఘాల నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, వర్కర్లు, పెన్షనర్లు, కాంట్రాక్టు ప్రతి శాఖ నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, వర్కర్లు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా ఉద్యోగుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

ఆగస్టు 27 మహాధర్నా కేవలం ఒక కార్యక్రమం కాదని, ఉద్యోగుల ఐక్యత, సంఘటిత శక్తి మరియు న్యాయమైన హక్కుల సాధన కోసం వారి సంకల్పాన్ని చాటే ముఖ్యమైన ఉద్యమ కార్యక్రమమని గుంటుపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టిజిఈజేఏసి నిరంతరం కృషి చేస్తోందన్నారు. టిజిఈజేఏసి కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఉద్యోగుల్లో ఉన్న అపోహలను తొలగించి సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్ సి ను అతి త్వరలో విడుదల చేసి, 5 శాతం పెండింగ్‌లో ఉన్న డిఏ లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు కొన్ని దశలవారీగా జరుగుతున్నాయని, గ్రీన్ ఛానల్ ద్వారా వచ్చే బిల్లులు కూడా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా త్వరితగతిన చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎస్ రద్దు కి టిజిఈజేఏసి కృషి చేస్తుంది అని అన్నారు. ఉద్యోగుల సమస్యలు ఏ ఒక్క సంఘానికో, ఏ ఒక్క శాఖకో పరిమితం కావని, రాష్ట్రంలోని మొత్తం ఉద్యోగ వర్గాలకు సంబంధించినవని ఆయన అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు, సేవా సంబంధిత సమస్యలు, ఆర్థిక ప్రయోజనాలు, పెన్షనర్ల సమస్యలు, కాంట్రాక్టు, ప్రతి శాఖ నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, వర్కర్లు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా ఉద్యోగుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 27 మహాధర్నా కేవలం ఒక కార్యక్రమం కాదని, ఉద్యోగుల ఐక్యత, సంఘటిత శక్తి మరియు న్యాయమైన హక్కుల సాధన కోసం వారి సంకల్పాన్ని చాటే ముఖ్యమైన ఉద్యమ కార్యక్రమమని గుంటుపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా ప్రయోజనాలు, మహాధర్నా కేవలం ఒక కార్యక్రమం కాదని, ఉద్యోగుల ఐక్యత, సంఘటిత శక్తి మరియు న్యాయమైన హక్కుల సాధన కోసం వారి సంకల్పాన్ని చాటే ముఖ్యమైన ఉద్యమ కార్యక్రమమని గుంటుపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నాయకుల సంయుక్త పిలుపు సమావేశంలో పాల్గొన్న వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఒకే తాటిపైక 'ఐక్యతే మన బలం -- సంఘటిత పోరాటమే మన ఆయుధం – న్యాయమైన హక్కుల సాధనే మన లక్ష్యం" అనే నినాదంతో ఆగస్టు 27న ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే మహాధర్నాను ప్రతి శాఖ నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, వర్కర్లు, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ చాటాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 27 మహాధర్నా కేవలం -క్కుల సాధన కోసం వారి సంకల్పాన్ని చాటే ముఖ్యమైన ఉద్యమ కార్యక్రమమని గుంటుపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయవంతం చేయాలని కోరారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయడం ద్వారా టిజిఈజేఏసి పట్ల తమ సంపూర్ణ ఐక్యతను, మద్దతును చాటాలని నాయకులు పిలుపునిచ్చారు.

# న్యూఢిల్లీ ఏపీ భవన్‌లోని పురాతన శివాలయం, శ్రీ కనకదుర్గమ్మ మందిరాన్ని పరిశీలించిన దుర్గగుడి ఈవో వి.కె. శీనా నాయక్



విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):– న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ ప్రాంగణంలో గల పురాతన శివాలయాన్ని, శ్రీ కనకదుర్గా దేవి మందిరాన్ని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈవో వి.కె. శీనా నాయక్ ఆదివారం మధ్యాహ్నం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?న్యూఢిల్లీ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయ సూచనలు, ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం ఏపీ భవన్ ఎస్టేట్ అధికారులు స్వాధీనం చేసుకున్న పురాతన శివాలయాన్ని దేవస్థానం ఈవో పరిశీలన చేశారు. చాలా సంవత్సరాలనుండి ? అనధికారిక వ్యక్తుల చేతిలో ఉన్న ఈ ఆలయం ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఏపీ భవన్ పరిధిలోకి వచ్చిన ఈ పురాతన శివాలయం విజయవాడ అమ్మవారి ఆలయం నుండి నిత్య కైంకర్యాలు, అర్చనాది పూజా కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా దేవస్థానం తక్షణ చర్యలు చేపట్టిందని ఈవో శీనా నాయక్ తెలిపారు. ఈ శివాలయం అభివృద్ధి రీత్యా ?నూతన శాశ్వత అర్చకుడిని నియమించే వరకు, ప్రస్తుతం ఏపీ భవన్‌లోని శ్రీ కనకదుర్గా దేవి మందిరంలో అర్చక విధులు నిర్వహిస్తున్న అర్చకస్వామిని ఈ శివాలయంలో కూడా నిత్య కైంకర్యాలు నిర్వహించేందుకు అదనపు బాధ్యతలు అప్పగించామని ఈవో తెలిపారు. ఈ శివాలయంలో ?పూజా ద్రవ్యాలు, ఇతర సామాగ్రిని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం సమకూరుస్తుందని, ఢీల్లీ ?శివాలయంలో ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం పూజాదికాలు నిర్వహించేందుకు ఆలయ వైదిక కమిటీ, స్థానాచార్యుల అభిప్రాయాలు, సలహాలు తీసుకుని తదుపరి చర్యలు చేపడతామని ఈవో శీనా నాయక్ తెలిపారు. ?అనంతరం ఏపీ భవన్ ప్రాంగణంలో ఇంద్రకీలాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి మందిరాన్ని ఈవో దర్శించుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో కొలువైన మన కనక దుర్గ అమ్మవారి మందిరాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్, దేవాదాయ శాఖ కమిషనర్ వారికి పూర్తి వివరాలు తెలియజేసి, వారి మార్గదర్శకత్వంలో తదుపరి అభివృద్ధి కార్యాచరణను ప్రారంభిస్తామని వెల్లడించారు. ?ఈ కార్యక్రమంలో ఢిల్లీ ఏపీ భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):– ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

# కలియుగ వరదుడు దత్తాత్రేయు ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఐ. మురళీకృష్ణ

ఒంగోలు, ఆగష్టు 23, నేటి శుభోదయ : కలియుగములో భక్త జనులను ఉద్ధరించుట కొరకు సాక్షాత్తు త్రిమూర్తి స్వరూపంగా దత్తాత్రేయ స్వామి అవతరణ జరిగినదని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఐ. మురళీకృష్ణ తెలిపారు. స్థానిక సంతపేట లో వేంచేసి ఉన్న భగవాన్ శ్రీశ్రీశ్రీ గొలగమూడి వెంకయ్య స్వామి వారి 44వ ఆరాధన మహోత్సవాల భాగంగా ఏర్పాటు చేసిన దత్త సాంప్రదాయం అనే అంశంపై ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ఉపన్యాసము లో ఆయన మాట్లాడుతూ కలియుగము లో సమస్త మానవాళి ఆధ్యాత్మిక ఉద్ధరణ నిమిత్తం లోక కళ్యాణం కోసం మహా పతివ్రత అనసూయ అత్రి మహాముని కుమారునిగా దత్తాత్రేయ స్వామి అవతరించడం జరిగిందని పేర్కొన్నారు. వేద స్వరూపమైన ఉపనీషత్తులలో 108వది అయిన ముక్తి కోపనిషత్తు మరియు సన్యాసపనిషత్తులలోదత్త సంప్రదాయానికి చెందిన అవధూతల జీవిత రహస్యాలకు సంబంధించినపలు అంశములు మనకు లభ్యం అవుతున్నాయని సోదాహరణముగా వివరించారు. జగత్కళ్యాణం కోసం అవతరించిన భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి బోధనలు లీలలు సర్వ మానవాళి ఆధ్యాత్మికఉన్నతికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. తదనంతరం మందిర నిర్వాహకులు ఆవుల ఆంజనేయులు సభ్యులు ప్రవచకులు మురళీకృష్ణ ను ఘనంగా సత్కరించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. నేటి కార్యక్రమాల్లో భాగంగా శ్రీ స్వామివారికి ఉదయం అభిషేకం విశేష దుని పూజ ప్రత్యేక హారతి విశేష అన్నదాన సంతర్పణ కార్యక్రమం సాయంత్రం శ్రీ పర్వత రావు గారిచే ఆధ్యాత్మిక ఉపన్యాసం జరుగుతాయని కావున



భక్తులుపై కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి దివ్య అనుగ్రహాశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలిపారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఘన నివాళులు



విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):– విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా అదనపు కమిషనర్ ఏ రవీంద్రరావు ఆదివారం ఉదయం సిబ్బందితో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ, టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరయోధుడిగా, న్యాయవాదిగా, ప్రజా నాయకుడిగా, ఆంధ్ర ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన ధైర్యసాహసాలతో ముందుండి పోరాడారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలను చైతన్యపరిచే క్రమంలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత, త్యాగం భారత స్వాతంత్ర్య చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. ప్రజల కోసం తన వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి నిరంతరం సేవ చేసిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం,జయంతి సందర్భంగా అదనపు కమిషనర్ ఏ రవీంద్రరావు ఆదివారం ఉదయం సిబ్బందితో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ, టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరయోధుడిగా, న్యాయవాదిగా, ప్రజా నాయకుడిగా, ఆంధ్ర ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన ధైర్యసాహసాలతో ముందుండి పోరాడారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలను చైతన్యపరిచే క్రమంలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత, త్యాగం భారత స్వాతంత్ర్య చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. ప్రజల కోసం తన వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి నిరంతరం సేవ చేసిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం,న్యాయవాదిగా, ప్రజా నాయకుడిగా, ఆంధ్ర ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలోసాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన ధైర్యసాహసాలతో ముందుండి పోరాడారని తెలిపారు ఆయన ధైర్యసాహసాలతో ధైర్యం, ధైర్యం, నిజాయితీ, ప్రజాసేవా స్ఫూర్తిని స్మరించుకోవడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య ప్రమాణాలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు. నగరంలోని హోటల్లు ఆరో ప్లాంట్లపై ప్రజా ఆరోగ్య సిబ్బంది ఆకస్మిక తనిఖీలు



విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ): విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర పరిధిలోని హోటళ్లు, వాటర్ ప్లాంట్లలో పారిశుద్ధ్య విభాగం అధికారులు ఆదివారం ఉదయం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా సర్కిల్ 1 పరిధిలోని కాళేశ్వర రావు మార్కెట్, కెనాల్ రోడ్, తారాపేట, సర్కిల్ 2 పరిధిలోగల రెడ్ సర్కిల్, సీతారాంపురం, గవర్నర్పేట, సర్కిల్ 3 పరిధిలోగల బెంజ్ సర్కిల్, ఎంజీ రోడ్, ఈనాడు ప్రాంతాలలో గల హోటళ్ళు,రెస్టారెంట్లు, ఆర్వో ప్లాంట్లు తనిఖీ చేసి, అక్కడి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ విస్తృత తనకి లో భాగంగా వ్యాపారస్తుల కిచెన్ రూమ్ లో పారిశుధ్య పరిస్థితులు, వ్యర్థాల నిర్వహణ, త్రాగునీరు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీల సందర్భంగా కొన్ని సంస్థల్లో పారిశుద్ధ్య లోపాలను అధికారులు గుర్తించారు. సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, గుర్తించిన లోపాలను నోటీసులు అందుకున్న తేదీ నుంచి మూడు రోజుల్లోగా పూర్తిస్థాయిలో సరిదిద్దుకోవాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించిన రెండు హోటళ్లపై జరిమానాలు విధించి, మొత్తం రూ.10,000/- జరిమానాను వసూలు చేశారు. నిర్ణీత గడువులోగా లోపాలను సరిదిద్దుకోని సంస్థలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసే చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా హోటళ్లు, ఆహార సంస్థలు, వాటర్ ప్లాంట్లు తప్పనిసరిగా పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని అధికారులు సూచించారు. నిబంధనల అమలులో నిర్లక్ష్యం వహించే సంస్థలపై ఎటువంటి మినహాయింపు లేకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జోనల్ కమిషనర్ కే ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్‌వైజర్లు సోమరాజు, సలీం, రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బీనీడి వారి ఆరు గ్రంధాల ఆవిష్కరణ





ఒంగోలు, ఆగష్టు 23, నేటి శుభోదయ : ప్రముఖ కవి, సినీ, టీవీ, నాటక రచయిత బీనీడి కృష్ణయ్య రచించిన ఆరు గ్రంధాల ఆవిష్కరణ సభ ఎన్టీఆర్ కళాక్షేత్రంలో సాహితీ మిత్రులు సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. సభకు అధ్యక్షత వహించిన డా. నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు నాగభైరవ ఆదినారాయణ మూడు గ్రంథాలను, నగరపాలక సంస్థ మాజీ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మూడు గ్రంథాలను ఆవిష్కరించారు. మహాభారతం గ్రంథం పై ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందర్ రావు, మనిషి ఓ మనిషి కవితా సంపుటి పై ప్రముఖ సాహితీ విమర్శకులు కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బ్రతుకు ఫలం పై నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు టి.అరుణ, దృశ్య కావ్యాలు నాటికల సంపుటి పై ప్రముఖ నటులు, దర్శకులు పిన్ని వెంకటేశ్వర్లు, శ్రీ సద్గురు చరితము పద్య కావ్యం పై అష్టవధాని డివిఎస్ రామాచార్యులు, శ్రీ భాగవతంపై ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు సమీక్ష చేశారు. సభకు అధ్యక్షత వహించిన డా. నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ బీనీడి కృష్ణయ్య 75 సంవత్సరాల జీవితంలో 50 కావ్యాలను ముద్రించటం ప్రకాశంజిల్లాకే గర్వకారణం అని అన్నారు. వీరి జీవితకాలం మొత్తం రచన వ్యాసాంగంపై దృష్టి సారించాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరపాలక సంస్థ మాజీ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఎందరో రచయితలు, కవులు తెలుగు భాషను పరిపుష్టం చేశారని, తెలుగు భాషకు కీర్తిని తీసుకురావడంలో బీనీడి కృష్ణయ్యలాంటి రచయితల పాత్ర ప్రముఖమైందని ప్రశంసించారు. మహాభారతంపై విశ్లేషణ చేసిన బీరం సుందరావు మాట్లాడుతూ అలతి అలతి పదాలతో భారతంలోని సారాంశాన్ని తన రచనలో పొందుపరిచారని అన్నారు. మనిషి ఓ మనిషి కవితా సంపుటిపై కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ తన కవిత్వంతో సమాజంలోని అసమానతలు, అన్యాయాలపై ధ్వజమెత్తారని అన్నారు. బ్రతుకు ఫలంపై టి.అరుణ మాట్లాడుతూ రచయిత జీవితాన్ని, వారు పడిన కష్టనష్టాలను, ఆటుపోట్లను వివరించారు. దృశ్య కావ్యాలు నాటకాలపై ప్రసంగించిన పిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటక రచయితగా యజ్ఞఫలం లాంటి అద్భుతమైన సందేశాత్మక నాటకాలను రచించి జాతీయస్థాయి అవార్డులను గెలుచుకున్నారని కొనియాడారు పద్యాలు కవి భాషా పటిమకు–వ్యాలను ముద్రించటం ప్రకాశంజిల్లాకే అన్నారు. వీరి జీవితకాలం మొత్తం రచన వ్యాసాంగంపై దృష్టి సారించాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరపాలక సంస్థ మాజీ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఎందరో రచయితలు, కవులు తెలుగు భాషను పరిపుష్టం చేశారని, తెలుగు భాషకు కీర్తిని తీసుకురావడంలో బీనీడి కృష్ణయ్యలాంటి రచయితల పాత్ర ప్రముఖమైందని ప్రశంసించారు. మహాభారతంపై విశ్లేషణ చేసిన బీరం మాట్లాడుతూ అలతి భారతంలోనినిదర్శనమని అష్టావధాని డివిఎస్ రామాచార్యులు అన్నారు. శ్రీ భాగవతంపై పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో రచనలను చేసినప్పటికీ భాగవత రచన ద్వారా తన సంతృప్తిని రచయిత వ్యక్తం చేశారని అన్నారు. రచయిత బీనీడి కృష్ణయ్య తన స్పందన తెలియజేస్తూ తనకు విద్య నేర్పిన గురువులకు, కవిత్వాన్ని నేర్పించిన పెద్దలకు తన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు బీనీడి కృష్ణయ్య, వెంకట పద్మావతి దంపతులను సత్కరించారు. ముందుగా జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమైన ఈ సభలో సాహితీ సంస్థల ప్రతినిధులు, తెలుగు భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీ.సీ ల అండ తెలుగుదేశం పార్టీ - ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):- పశ్చిమ లోని 42వ డివిజన్లో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, నందమూరి తారక రామారావు విగ్రహాలను ఎంపీ కేశినేని చిన్ని చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఇరువురు మహనీయులకు ఎంపీ ఘన నివాళి అర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ ముందుగా ఇంత గొప్ప నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసిన టిడిపి క్యాడర్ను ఎంపీ చిన్ని అభినందించారు మహాత్మ జ్యోతిరావు పూలే ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేము అని తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందే ఇక్కడ ఉన్న టిడిపి నాయకులంతా నియోజకవర్గం మొత్తం ఇంటింటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు గత ప్రభుత్వ హయాంలోనే అధికార పార్టీ నాయకులు ఎవరు పట్టించుకున్న పరిస్థితి లేదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లాంటి ఒక గొప్ప వేదికను తీసుకువచ్చి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ప్రజల నుంచి హర్షాద్రేకాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు అండగా నిలిచే లక్ష్యంతో ముందుకు వెళుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీసీలను గౌరవిస్తూ 34% రిజర్వేషన్ కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు గత వైసిపి నాయకులు అంతా బీసీలను అనగా దొరికారని బీసీలపై దాడులు చేయించిన ప్రభుత్వం వైసీపీ అని విమర్శించారు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్యకర్తలంతా ఏకతాటిపైకి వచ్చి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలియజేస్తూ ఎన్టీఆర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని ఎంపీ చిన్ని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ మహమ్మద్ ఫతావుల్లా శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్ మాజీ



కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ 41,42 క్లస్టర్ ఇంచార్జ్ ఏదుపాటి రామయ్య సోలంకి రాజు జనసేన నాయకురాలు తిరుపతి అనూష, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, పశ్చిమ నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షుడు చైతన్య, మైనార్టీ నాయకులు రెహమాన్ సీనియర్ నాయకులు సతీష్, అశోక్ జస్వంత్, గగన్ శివ ప్రకాష్, డివిజన్ నాయకులు నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షుడు చైతన్య, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్‌కు 15 సెంట్ల స్థలం, రూ.30 లక్షల నిధులు




మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 23; నేటి శుభోదయ మాచర్ల, ఆగస్టు 23: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 15 సెంట్ల స్థలాన్ని కేటాయించడంతో పాటు, నిర్మాణానికి రూ. 30 లక్షల నిధులను ఏడాది కాలంలో కేటాయిస్తామని మాచర్ల ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో విశ్వబ్రాహ్మణుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే విశ్వబ్రాహ్మణులకు దశాబ్దాలుగా ఉన్న స్మశానవాటిక చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడంతో పాటు, స్మశానవాటికలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ నాయకులు సంబోజు వేణు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుకార్యాలయంలో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన మామిళ్లపల్లి బ్రహ్మాచార్యులు, చెన్నూరు వెంకటేశ్వర్లు, గురజాల అప్పారావు తదితరులు సారథ్యం వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి విశ్వబ్రాహ్మణ సంఘీయులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.

# ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీసీబీ కాకినాడ యూనిట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కోరుకొండ బ్రాంచి మేనేజర్ గాజింగం అప్పారావు..!

కోరుకొండ, ఆగస్టు 23 (నేటి శుభోదయ); ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా డీసీసీబీ కాకినాడ యూనిట్ (ఏ.పి.సి.సి.బి.ఇ. ఏ.) వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోరుకొండ బ్రాంచి మేనేజర్ గాజింగం అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం రావులపాలెంలో నిర్వహించారు. అందులో రాబోయే 3 సవంత్సరాలు కాలం నకు జరిగిన పానల్లో కోరుకొండ డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ గాజింగం అప్పారావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనందున అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనను ఎన్నుకున్నందుకు





నూతన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాజింగం అప్పారావు తన కృతజ్ఞతలు తెలియజేశారు.. కాగా కోరుకొండ, రాజానగరం, గోకవరం, సీతానగరం, జగ్గంపేట ప్రాంతాలకు చెందిన సొసైటీ సి.ఇ.ఓ.లు, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షులు, ఉద్యోగుల అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమస్యలు తెలుసుకుంటూ సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):- ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడమే కాకుండా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడం ఒక కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఆదివారం ఉదయం 3 డివిజన్ లో ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను స్థానికులను అడిగి వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్ లో జరుగుతున్న టిడిపి డోర్-టు-డోర్ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. అర్హతే ప్రామాణికంగా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. గత వైఎస్ఆర్సీపీ దుర్మార్గపు పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు, కష్టాలు పడ్డారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. టిడిపి డోర్-టు-డోర్ కార్యక్రమంలో భాగంగా తాము ప్రజల ఇళ్లకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి వారి ఆనందాన్ని తమతో పంచుకుంటున్నారని గద్దె చెప్పారు. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ అటు ప్రజలకు సంక్షేమాన్ని చూస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం ఒక్క కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో గద్దె రమేష్,¯ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పీరేపి ఈశ్వర్, మండవ విజయ, అంకయ్య, సుబ్బారావు, రవీంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రకేసరికి మంత్రి సవితమ్మ ఘన నివాళి





అనంత పురం ఆగస్టు 23 నేటి శుభోదయ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్. సవితమ్మ ఆయన చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు. పెనుకొండ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రకాశం పంతులుసేవలను,పోరాట స్ఫూర్తిని మంత్రి స్మరించుకున్నారు. బ్రిటీషర్లకు తన గుండెను చూపించి.. "దమ్ముంటే కాల్చుకోండి రా" అంటూ సవాల్ విసిరిన ధీశాలి టంగుటూరి ప్రకాశం పంతులు ని మంత్రి సవితమ్మ కొనియాడారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, ప్రజాసేవా దృక్పథం నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. తొలి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్రానికి ప్రకాశం పంతులు తొలి ముఖ్యమంత్రిగా సేవలందించారని మంత్రి తెలిపారు. తెలుగు ప్రజల హక్కులు, అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ప్రకాశం పంతులు పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమని సవితమ్మ గారు అన్నారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా తెలుగు ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చుట్టుగుంటలో ఘనంగా ముత్యాలమ్మ తల్లి 38వ బోనాల సంబర మహోత్సవం



విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):- చుట్టుగుంటలో ముత్యాలమ్మ తల్లి 38వ బోనాల సంబర మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా రవితేజ , 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కనులపండువగా బోనాలు సమర్పించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ముఖ్య అతిథులను ఆలయ అధ్యక్షులు కోసరం రాములు శాలువా కప్పి, టోపీ పెట్టి, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల జయ జయ ధ్వానాలతో చుట్టుగుంట ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో పెరిగిపోతున్న పైశాచిక తత్వం

ఖమ్మం, ఆగష్టు 23, నేటి శుభోదయ ::: అతిగారాభం విచ్చలవిడిగా డబ్బులు ఇవ్వడం తో పాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపంతో పిల్లలలో విచ్చలవిడితనం పెరిగిపోతుంది. పాఠశాల స్థాయి నుండి గంజాయితో పాటు మద్యానికి అలవాటు పడిపోవటం ద్వారా డబ్బుల కోసం బరితెగించి హత్యలకు పాల్పడుతున్న సంఘటనలు కోకొల్లలు. ఇటీవల నల్లగొండ జిల్లాలోని ఒక ప్రిన్సిపాల్ హత్య చేసిన సంఘటన రాష్ట్ర మొత్తం కలకలం రేపింది. చెడు అలవాట్లకు బానిసలై తిరుగుతుంటే మందలించిన పాపానికి ఒంటరిగా ఉన్న సమయాన్ని అదునుగా తీసుకొని కిరాతకంగా హత్య చేయడమే కాక పెద్ద మొత్తంలో నగదును తస్కరించి విచ్చలవిడిగా ఖర్చు చేసిన ఉదాంతం. స్మార్ట్ ఫోన్ కొనియలేదని గుట్ట పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటున్నామని బెదిరించి తండ్రి గుట్ట పైకి ఎక్కి కుమారునివారించగా ఇద్దరు ప్రమాదవశాత్తు మరణించిన సంఘటనలు ఉన్నాయి. తల్లిదండ్రులు సెల్ ఫోన్ కొనియలేదని ఒక విద్యార్థి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గతంలో జరిగింది. తల్లిదండ్రులు డబ్బులు పంపించిన అవి సద్వినియోగపరచుకోక, దురలవాట్లకు బానిసై యువత చైన్ స్నాచింగ్కి పాల్పడుతున్న సంఘటనలు ఉన్నాయి. విశేషమేమిటంటే ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులు ఇటువంటి చర్యలు పాల్పడటం గమనార్హం. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక ఉపాధ్యాయురాలు పిచ్చి పిచ్చి స్టైల్స్ తో జుట్టును పెంచుకుంటాం దాన్ని ఉపాధ్యాయురాలు కటింగ్ చేయడం వల్ల సస్పెండ్ అయిన సంఘటన మన జిల్లాలో జరిగింది. మంచికి పోతే చెడు ఎదురైనట్లు ఉంది. సమయపాలన పాటించకుండా కాలేజీకి ముందుగానే వచ్చిన రోడ్లపైనే ప్రచారం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. క్లాసులకు రాకుండా బయట పచారాలు చేస్తున్నారు. ఎక్కడైనా కాలేజీ ఫంక్షన్లో తాగి గందరగోళం చేస్తున్నారు. రాత్రిపూట యువత గంజాయి సేవించి కొన్నిచోట్ల ప్రయత్నాలకు గురి చేస్తున్నారు రోడ్ల మీద వెళ్లే దంపతులు వద్ద నుండి నగలను దోచుకుంటున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం షాపులు ఉండటం వల్ల షాపింగ్ చేసేవారికి ఇబ్బందులు జరుగుతున్నాయి. కొన్ని హాస్టల్లో సైతం ధూమపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. ఆ మత్తులో తోటి విద్యార్థులను విచక్షణారహితంగా కొడుతున్న సంఘటనలు ఉన్నాయి. రేవ్ పార్టీలు వీకెండ్ పార్టీలు లలో మద్యం మత్తు పదార్థాలు విచ్చలవిడిగా వినియోగం అవుతున్నాయి. పార్టీల వ కంప్యూటర్ సిస్టం లో చాటింగులు చేస్తూ గంటల కొద్ది గడుపుతూ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారు. కొందరు టీనేజ్ ప్రేమ పేరుతో తప్ప అడుగులు వేస్తున్నారు. దీనికి ప్రత్యక్షంగా పరోక్షంగా తల్లిదండ్రుల ప్రధాన కారణం. ఎవరితోనో పోటీపడి తమ స్థాయిని మరిచి తల్లిదండ్రుల పైన ఒత్తిడి తెచ్చి విచ్చలవిడిగా డబ్బులు అడుగుతున్నారు. ఇది పరోక్ష కారణంగా చెప్పవచ్చు. కఠినమైన శిక్షలు అమలు చేస్తే తప్ప నివారించలేం. రాత్రి వేళల్లో గస్తీని పోలీసులు ముమ్మరం చేయాలి. కొన్ని ప్రధాన కూడల లో కళాశాల వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తే కొంతమేర లాభం జరుగుతుంది.

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# “బలుసులమ్మ అమ్మవారి సన్నిధిలో అపూర్వ వైభవంగా ‘కోటి పుష్పార్చన”



తాడేపల్లిగూడెం ఆగస్టు 23 (నేటి– శుభోదయ) జనసేన పార్టీ కార్యాలయం నందు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా బలుసులమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరంగం ఆంజనేయులు మరియు కమిటీ సభ్యులతో వచ్చే శుక్రవారం జరిగే ‘కోటి పుష్పార్చన’ గోడ పత్రికలను మరియు కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలు, రైతులు, ఆడపడుచులు అందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మరియు ప్రకృతి వైపరీత్యాలు సమసిపోయి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ఎండల తీవ్రత, ఎల్ నినో వంటి వాతావరణ పరిస్థితుల నుండి రక్షణ కలగాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని శ్రీ బలుసులమ్మ అమ్మవారికి శుక్రవారం ఉదయం 9:00 గంటలకు ప్రత్యేకంగా భక్తులు, దాతల సహకారంతో సుమారు 3 టన్నుల బరువుతో కూడిన కోటి పూలతో అమ్మవారికి ‘కోటి పుష్పార్చన’ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల భక్తులు, ఆడపడుచులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ మహోత్సవాన్ని జయప్రదం చేసి, అమ్మవారి కృపాకటాక్షాలు పొందగలరని తెలియజేశారు. ఆలయ చైర్మన్ శ్రీరంగం అంజి మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఊరేగింపుగా గొల్లగూడెం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం నుండి ప్రారంభమై అమ్మవారి గుడి వరకు శోభాయాత్ర సాగుతుందనీ, తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ లో రామ్ మాధవ్‌ను కలిసిన..

**- కరణంరెడ్డి నరసింగరావు**



విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 23 న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రామ్ మాధవ్‌ను గాజువాకకు చెందిన బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. న్యూఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కరణంరెడ్డి నరసింగరావు రామ్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన రామ్ మాధవ్, పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. భేటీలో పార్టీ వ్యవహారాలు, ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ సంస్థాగత బలోపేతం, మీడియా సమన్వయం తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు

# టీడీపీ సీనియర్ నాయకులు తెలగంశెట్టి శ్రీను, యువ నాయకులు జాజుల కాపు ఆధ్వర్యంలో అట్టహాసంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు..!

కోరుకొండ, ఆగస్టు 23, (నేటి శుభోదయ); ప్రముఖ నటులు, పద్మవిభూషణ్ మెగాస్టార్ డా. కొణిదెల చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు మండలం కాపవరంలో శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. టీడీపీ సీనియర్ నాయకులు తెలగంశెట్టి శ్రీను, జాజుల కాపు ఆధ్వర్యంలో మెగా అభిమానులు 71 కేజీల భారీ కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్వయంకృషితో ఎదిగి నాలుగు దశాబ్దాలుగా తెలుగు సినీ పరిశ్రమలో నంబర్ వన్ హీరోగా కొనసాగుతున్న మెగాస్టార్ నేటి యువతకు ఆదర్శమని అన్నారు. సినీ రంగంలోనే కాకుండా చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి



దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాజుల రాము, శ్రీరంగం శ్రీను,.మునేశ్వరరావు, వల్లేపల్లి దుర్గారావు, సలాది వెంకటేశ్వరరావు, గుగ్గిలం భాను, మారిశెట్టి రమణ, రాంబాబు నాయుడు, మెగా అభిమాన సంఘం నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జాజుల



సత్యనారాయణ, సత్యవతి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, చిరంజీవి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరుణాచల క్షేత్రాన్ని దర్శించుకున్న బల్లా పల్లవి, కుటుంబ సభ్యులు





అనంత పురం బ్యూరో ఆగస్టు 23 నేటి శుభోదయ

తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై లోని అరుణాచల క్షేత్రాన్ని అనంతపురం మార్కెట్ యార్డ్ తిరువణ్ణామలై లోని అరుణాచల క్షేత్రాన్ని అనంతపురం మార్కెట్ యార్డ్ పల్లవి కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర అరుణాచల క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. చైర్ పర్సన్ బల్లా పల్లవి కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర అరుణాచల క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఏడాదిచైర్ పర్సన్ బల్లా పల్లవి కుటుంబ సభ్యులతో కలిసి పవిత్ర అరుణాచల క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది ప్రజలందరికీ మంచి జరగాలని బల్లా పల్లవి ఆకాంక్షించారు.

# డ్రగ్స్ రహిత విజయవాడగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు, ముఖ్యంగా యువత సంపూర్ణ సహకారం అందించాలి బొండా రవితేజ




విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):– అజిత్‌సింగ్‌నగర్‌లోని సెంట్ ఆన్స్ పాఠశాల ప్రాంగణంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన “డ్రగ్స్‌పై దండయాత్ర –– ఈగల్ ఛాలెంజ్” కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు , ఈగల్ టీం ఐజీ ఆర్.కే. రవి కృష్ణా , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ విజయవాడను డ్రగ్స్ రహిత నగరంగా మార్చే లక్ష్యంతో ఈగల్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారికి నగదు పురస్కారాలు అందిస్తామని వెల్లడించారు. ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న 32 మందిపై కఠినమైన కేసులు నమోదు చేశామని, మాదకద్రవ్యాల వినియోగంపై స్థానికంగా 1,200 మందికి పరీక్షలు నిర్వహించామని సీపీ తెలిపారు. విజయవాడ నగరాన్ని గంజాయి, డ్రగ్స్, బ్లేడ్ బ్యాచ్ వంటి అసాంఘిక కార్యకలాపాల నుంచి విముక్తి చేసేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీం ఐజీ ఆర్.కే. రవి కృష్ణా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఈగల్ టీం పనిచేస్తోందని తెలిపారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడంతో పాటు కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ గంజాయి సాగు, సరఫరాను అరికట్టేందుక రవితేజ మాట్లాడుతూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు, డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి రంగాల్లో యువత రాణించాలని సూచించారు. విజయవాడను డ్రగ్స్ రహిత నగరంగా మార్చేందుకు పోలీస్ శాఖకు టీడీపీ, యువత, ప్రజల తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# భావితరాలకు స్ఫూర్తినివ్వాలి జిల్లా ఎస్పీ, ఒంగోలు ఎమ్మెల్యే

ఒంగోలు, ఆగస్టు 23, నేటి శుభోదయ ::: దేశ నాయకులు, దేశభక్తి స్ఫూర్తినిచ్చే అంశాలపై విద్యార్థులలో అవగాహన పెంచేందుకు ఇలాంటి ఫోటో ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ బి హర్షవర్ధన రాజు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఆదివారం ఒంగోలు మండలం దేవరంపాడు లోని ఉప్పు సత్యాగ్రహశిబిరం వద్ద ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనలు తిలకించినవారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఒంగోలు మండలం దేవరంపాడు లోని ఉప్పు సత్యాగ్రహ శిబిరం వద్ద ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 155వ జయంతోత్సవాల సందర్భంగా కరవది వివేకానంద విద్యా విహార్ విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రేక్షకులను ఆసక్తిగా గమనించేటట్లు చేసింది ఆయన పుట్టిన నాటి నుండి అంతిమయాత్ర వరకు 150 ఫోటోలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, జిల్లా ఎస్పీ డాక్టర్ వి హర్షవర్ధన్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం సుచిత్ర వీరయ్య చౌదరి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య అవుడా చైర్మన్ షేక్ రియాజ్ తదితరులు ఆసక్తిగా తిలకించారు. ఫోటో ప్రదర్శన ఏర్పాటుచేసిన వివేకానంద విద్యా విహార హెచ్ఎం ఏం రమాదేవిని ఎమ్మెల్యే ఎస్పీ అభినందించారు.ంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఆదివారం ఒంగోలు మండలం దేవరంపాడు లోని ఉప్పు సత్యాగ్రహ శిబిరం వద్ద ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనలు తిలకించినవారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.





ఒంగోలు మండలం దేవరంపాడు లోని ఉప్పు సత్యాగ్రహ శిబిరం వద్ద ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 155వ జయంతోత్సవాల సందర్భంగా కరవది వివేకానంద విద్యా విహార్ విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రేక్షకులను ఆసక్తిగా గమనించేటట్లు చేసింది ఆయన పుట్టిన నాటి నుండి అంతిమయాత్ర వరకు 150 ఫోటోలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, జిల్లా ఎస్పీ డాక్టర్ వి హర్షవర్ధన్ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం సుచిత్ర వీరయ్య చౌదరి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య అవుడా చైర్మన్ షేక్ రియాజ్ తదితరులు ఆసక్తిగా తిలకించారు. ఫోటో ప్రదర్శన ఏర్పాటుచేసిన వివేకానంద విద్యా విహార హెచ్ఎం ఏం రమాదేవిని ఎమ్మెల్యే ఎస్పీ అభినందించారు లోని ఉప్పు సత్యాగ్రహ శిబిరం వద్ద ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 155వ జయంతోత్సవాల సందర్భంగా కరవది వివేకానంద విద్యా విహార్ విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రేక్షకులను ఆసక్తిగా గమనించేటట్లు చేసింది ఆయనపిల్లలలో దేశ నాయకులు దేశభక్తి పట్ల పెంపొందించే కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందించారు. శిబిరం వద్దకు వచ్చిన ప్రజలు వందలాదిగా ఫోటో ప్రదర్శన తిలకించారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

# డీఎస్సీ కుంభకోణం, ఏపీపీ ఎస్సీలపై సీబీఐ విచారణకు సిద్ధమా?

**- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సవాల్.**



విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 23 విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. రైతుల బకాయిలు, కరువు సమస్యలను గాలి కొదిలేసిన సీఎం చంద్రబాబు కొడుకును కాపాడుకునేందుకే అనకాపల్లిలో చంద్రబాబు ఈవెంట్ మేనేజ్‌మెంట్. డేటా సెంటర్ల పేరిట లక్షల ఉద్యోగాలంటూ పచ్చి అబద్ధాలు.. విశాఖకు తీవ్ర నీటి ముప్పు, పర్యావరణ ముప్పు తప్పదు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ధ్వజం. స్థానిక సంస్థల ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీ అన్ని స్థానాల్లోనూ వైయస్సార్సీపీ పోటీ చేస్తుంది తోకముడిచే ప్రసక్తే లేదు : గుడివాడ అమర్నాథ్ స్పష్టీకరణ విశాఖపట్నం: కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో భారీగా అవకతవకలు, కుంభకోణం జరిగాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలు, గత వైయస్సార్సీపీ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ నియామకాలపై ఏకకాలంలో సీబీఐ విచారణ వేయాలని మాజీ సీఎం వైఎస్.జగన్ విసిరిన సవాల్‌కు సమాధానం చెప్పలేక సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శాసనసభలోనూ, బయటా తోకముడిచారని ఆయన తేల్చి చెప్పారు. అనకాపల్లి జిల్లాలో తీవ్ర వర్షాభావ, కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆదుకునే ప్రత్యామ్నాయ ప్రణాళికలు ప్రకటించకుండా, కరువు ప్రాంతంగా గుర్తించకుండా చంద్రబాబు ఈవెంట్ మేనేజ్‌మెంట్ రాజకీయాలకు పరిమితమయ్యారని మండిపడ్డారు. మరోవైపు విశాఖలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్ల ద్వారా లక్షలాది ఉద్యోగాలు వస్తాయంటూ మంత్రి లోకేష్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, వేల కోట్ల రాయితీలు, భూములు కట్టబెడుతూ నగరాన్ని తీవ్ర నీటి సంక్షోభం, పర్యావరణ ముప్పులోకి నెడుతున్నారని ఆయన విశాఖ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో తీవ్రంగా నిలదీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఏమన్నారంటే... కొడుకును కాపాడుకోవడానికే చంద్రబాబు ఆరాటం.. సీఎం చంద్రబాబు నాయుడు అనకాపల్లి పర్యటనలో స్వచ్ఛాంధ్ర పేరుతో ఈవెంట్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారు. వ్యవసాయ ఆధారిత గ్రామీణ ప్రాంతాలకు సీఎం వచ్చినప్పుడు రైతుల సమస్యలు, బకాయిలపై ప్రకటనలు ఆశిస్తారు. కానీ డీఎస్సీ అక్రమాల నుంచి తన కొడుకు లోకేష్‌ను వేల హెక్టార్లలో మాత్రమే వరి సాగైంది. అనకాపల్లితో పాటు రాష్ట్రాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలి. ప్రజలను దోచుకోవడమే చంద్రబాబుకు 'కిక్' మంచి చేస్తే తనకు కిక్ వస్తుందని చంద్రబాబు అనకాపల్లిలో సెలవిచ్చారు. ఎంపీ సీఎం రమేష్ కోసం పంచదార్ల కొండను తవ్వేసినందుకా మీకు కిక్ వచ్చింది? నర్సీపట్నం మెడికల్ కాలేజీని ప్రైవేటుకు అమ్మకానికి పెట్టినందుకా? కిక్ వచ్చింది. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు రూ.36 కోట్ల బకాయిలు ఎగ్గొట్టినందుకా? ఎలా కాపాడుకోవాలనే తాపత్రయమే చంద్రబాబు ప్రసంగాల్లో కనిపిస్తోంది. గత వారం మా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన సవాల్ విసిరారు. మా హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ నియామకాలు, కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ కుంభకోణం.. ఈ రెండింటిపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు. నిజాలు నిరూపించుకోవడానికి సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోంది? ఆధారాలున్నా అక్రమాలపై నోరు మెదపని విద్యాశాఖ మంత్రి.. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరిట 372 మందికి నేరుగా అక్రమంగా ఉద్యోగాలు ఇచ్చేశారు. ఒక్కో ఉద్యోగానికి రూ.14 లక్షల చొప్పున బేరసారాలు సాగిన ఆడియో, వీడియో క్లిప్పింగులు బయటపడినా ప్రభుత్వం సమాధానం చెప్పదు. అసెంబ్లీలో నిందితులను రిమాండ్‌కు పంపామని చెప్పి, స్టేషన్ బెయిలిచ్చి పంపించి, వారిని కాపాడుతూ తండ్రీకొడుకులు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. పరీక్షలు నిర్వహించే వ్యవస్థలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వస్తే, పేపర్ లీక్ బండారం బయటపడుతుందని భయపడి అతను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు కూడా రాలేదు. వైయస్సార్సీపీ హయాంలో 1.30 లక్షల సచివాలయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశాం. కూటమి ప్రభుత్వం కేవలం 15 వేల పోస్టులు తీసి 3 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటోంది. లోకేష్ తోడల్లుడు, కూటమి ఎమ్మెల్యేల సిఫార్సులతోనే పోస్టుల దోపిడీ.. ఒలింపిక్ విజేత పీవీ సింధుకు ఉద్యోగం ఇచ్చిన ఉదంతాన్ని ఈ అక్రమాలకు పోలుస్తారా? గుర్తింపు లేని సంఘాల సర్టిఫికెట్లతో విద్యాశాఖ మంత్రి తోడల్లుడు విశాఖ ఎంపీ భరత్, ఎమ్మెల్యే కూన రవికుమార్ సంతకాలు పెట్టి తమ వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇప్పించుకున్నారు. ఇందుకోసం జీవో నెం. 23, 56 లను తెచ్చి తమ వాళ్లతో అప్లై చేయించి, ఆ వెంటనే గేట్లు మూసివేసి 372 మందికి అక్రమంగా పోస్టింగులు ఇచ్చారు. ఈ కుంభకోణంపై శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేక పారిపోయింది. డేటా సెంటర్ల పేరిట లక్షల ఉద్యోగాలంటూ లోకేష్ పచ్చి అబద్ధాలు.. డేటా సెంటర్ల ద్వారా 1,80,000 మందికి ఉద్యోగాలు వస్తాయని మంత్రి లోకేష్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి 1 గిగావాట్ డేటా సెంటర్‌కు 400 నుంచి 500 మందికి మించి ఉద్యోగాలు రావు. మేము గతంలో అదానీ డేటా సెంటర్‌కు అనుమతులు ఇచ్చినప్పుడు 25 వేల ఉద్యోగాలు ఇచ్చే ఐటీ పార్క్ ఏర్పాటు చేయాలనే స్పష్టమైన నిబంధన పెట్టాం. కానీ కూటమి ప్రభుత్వం విచ్చలవిడిగా భూములు,వేల కోట్ల రాయితీలు కట్టబెడుతోంది. డేటా సెంటర్ల నీటి అవసరంపై రోడ్‌మ్యాప్ ఏది? డేటా సెంటర్లకు మేం వ్యతిరేకం కాదు.. కానీ వాటికి అవసరమైన నీరు, విద్యుత్, పర్యావరణ రక్షణపై ప్రభుత్వ రోడ్‌మ్యాప్ ఏంటో చెప్పాలి. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 10 గిగావాట్ల డేటా సెంటర్లకు జీవోలు ఇచ్చారని, వాటికి సుమారు 10 టీఎంసీల నీరు అవసరమవుతుందని చెబుతున్నారు. ఈ నీటిని ఎక్కడి నుంచి తీసుకొస్తారు? విశాఖలోనే రిజర్వాయర్లు ఎండిపోయి, ప్రజలకు మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందుతున్న పరిస్థితుల్లో కొత్త డేటా సెంటర్లకు నీటి కేటాయింపులు ఎలా చేస్తారు? పవర్ గ్రిడ్‌పై భారం పడకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు? పర్యావరణ ప్రభావాన్ని ఎలా ఎదుర్కొంటారు? ప్రభుత్వం ముందుగా ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. గతంలో పోలవరం ద్వారా విశాఖ తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు కేటాయించిన నీటి ప్రణాళికను కూడా ప్రభుత్వం స్పష్టం చేయాలి. పోలవరం ఎత్తు కుదింపుతో విశాఖకు నీటి ముప్పు.. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల నుంచి 41 మీటర్లకే పరిమితం చేయడానికి కేంద్రంతో చంద్రబాబు లాలూచీ పడ్డారు. దీనివల్ల ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. విశాఖ తాగునీరు, పరిశ్రమల అవసరాలకు నీరు ఎక్కడి నుంచి వస్తుంది? చంద్రబాబు పాలన వల్ల 40 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ముడసర్లోవ సహా విశాఖలోని అన్ని రిజర్వాయర్లు ఎండిపోయి, ప్రజలకు 3 రోజులకు ఒకసారి కూడా నీరందని దుస్థితి వచ్చింది. వర్షాభావ పరిస్థితులతో అనకాపల్లిలో 56 వేల హెక్టార్లకు గాను కేవలం 5 వేల హెక్టార్లలో మాత్రమే వరి సాగైంది. అనకాపల్లితో పాటు రాష్ట్రాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలి. ప్రజలను దోచుకోవడమే చంద్రబాబుకు 'కిక్' మంచి చేస్తే తనకు కిక్ వస్తుందని చంద్రబాబు అనకాపల్లిలో సెలవిచ్చారు. ఎంపీ సీఎం రమేష్ కోసం పంచదార్ల కొండను తవ్వేసినందుకా మీకు కిక్ వచ్చింది? నర్సీపట్నం మెడికల్ కాలేజీని ప్రైవేటుకు అమ్మకానికి పెట్టినందుకా? కిక్ వచ్చింది. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు రూ.36 కోట్ల బకాయిలు ఎగ్గొట్టినందుకా? విశాఖలో ఎకరం భూమిని 99 పైసలకే కట్టబెట్టినందుకా? గీతం సంస్థ పేరిట రూ.5,000 కోట్ల భూములను కబ్జా చేసినందుకా? పూడిమడకలో రూ.200 కోట్ల ఫిషింగ్ హార్బర్ పనులను ఆపేసి మత్స్యకారుల పొట్ట కొట్టినందుకా చంద్రబాబుకు కిక్ వస్తోంది? అందుకే ప్రజల్లో వైయస్. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే అమ్మకం. ప్రభుత్వ స్కూల్లో ఇంగ్లిషు మీడియం ఘనత వైయస్ జగన్ దే. అనకాపల్లి సభలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడితే చంద్రబాబు తన ఘనతగా చెప్పుకోవడం హాస్యాస్పదం. తొమ్మిదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఏనాడైనా ప్రభుత్వ పాఠశాల పేద పిల్లలతో ఇంగ్లీష్ మాట్లాడించారా? పేద విద్యార్థులకు నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య, గోరుముద్ద అందించిన వైఎస్ జగన్ సంస్కరణల వల్లే నేడు ఆ విద్యార్థులు అలా మాట్లాడగలుగుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 6 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని, 947 పాఠశాలలు మూతపడ్డాయని నీతి ఆయోగ్ నివేదికలే స్పష్టం చేస్తున్నాయి. ప్రజలను మోసం చేసి.. రీల్స్‌తో కాలక్షేపమా? చంద్రబాబు చెప్పే స్వర్ణాంధ్ర ఎక్కడుందో ప్రజలకు అర్థం కావడం లేదు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి, ప్రభుత్వ ఆస్తులు, పోర్టులు, మెడికల్ కాలేజీలు అమ్మకానికి పెట్టి ప్రజలకు ఏ భరోసా ఇస్తున్నారు? జగన్ హయాంలో ప్రజలకు నమ్మకం కలిగేలా సంక్షేమం, అభివృద్ధి జరిగితే.. ఇప్పుడు చంద్రబాబు పాలనలో అమ్మకాలే కనిపిస్తున్నాయి. ఇక డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు జగన్ విసిరిన సవాల్‌ను స్వీకరించకుండా మంత్రులు రీల్స్ చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. గోవాడ రైతులకు బకాయిలెప్పుడు చెల్లిస్తారు? గోవాడ షుగర్ ఫ్యాక్టరీని కాపాడతారన్న నమ్మకం చంద్రబాబు ప్రభుత్వంపై లేదు. కనీసం చెరుకు సరఫరా చేసిన రైతులకు బకాయిలు, పనిచేసిన కార్మికులకు జీతాలు చెల్లించాలి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కోసం రూ.89.90 కోట్లు ఇచ్చి 24 వేల మంది రైతుల భవిష్యత్తును కాపాడాం. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. వచ్చే నెలాఖరులోగా జనరల్ బాడీ సమావేశం నిర్వహించి బకాయిలు చెల్లించడంతో పాటు ఫ్యాక్టరీ భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. లేకపోతే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో డేటా సెంటర్ల నీటి అవసరంపై రోడ్‌మ్యాప్ ఏది? డేటా సెంటర్లకు మేం వ్యతిరేకం కాదు.. కానీ వాటికి అవసరమైన నీరు, విద్యుత్, పర్యావరణ రక్షణపై ప్రభుత్వ రోడ్‌మ్యాప్ ఏంటో చెప్పాలి. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 10 గిగావాట్ల డేటా సెంటర్లకు జీవోలు ఇచ్చారని, వాటికి సుమారు 10 టీఎంసీల నీరు అవసరమవుతుందని చెబుతున్నారు. ఈ నీటిని ఎక్కడి నుంచి తీసుకొస్తారు? విశాఖలోనే రిజర్వాయర్లు ఎండిపోయి, ప్రజలకు మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందుతున్న పరిస్థితుల్లో కొత్త డేటా సెంటర్లకు నీటి కేటాయింపులు ఎలా చేస్తారు? పవర్ గ్రిడ్‌పై భారం పడకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారు? పర్యావరణ ప్రభావాన్ని ఎలా ఎదుర్కొంటారు? ప్రభుత్వం ముందుగా ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి. గతంలో పోలవరం ద్వారా విశాఖ తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు కేటాయించిన నీటి ప్రణాళికను కూడా ప్రభుత్వం స్పష్టం చేయాలి. పోలవరం ఎత్తు కుదింపుతో విశాఖకు నీటి ముప్పు.. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల నుంచి 41 మీటర్లకే పరిమితం చేయడానికి కేంద్రంతో చంద్రబాబు లాలూచీ పడ్డారు. దీనివల్ల ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. విశాఖ తాగునీరు, పరిశ్రమల అవసరాలకు నీరు ఎక్కడి నుంచి వస్తుంది? చంద్రబాబు పాలన వల్ల 40 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ముడసర్లోవ సహా విశాఖలోని అన్ని రిజర్వాయర్లు ఎండిపోయిజనరల్ బాడీ సమావేశం నిర్వహించి రైతులను పెద్ద ఎత్తున ఉద్యమంలోకి తీసుకొస్తాం. గోవాడ షుగర్ ఫ్యాక్టరీని మూసివేసి భూములు కొట్టేయాలని స్థానిక ఎంపీ, కూటమి నేతలు చూస్తున్నారు. దీనిపై ఆధ్వర్యంలోనే రైతులను రోడ్డుపైకి తెచ్చి పోరాటం చేస్తాం. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు ఎంతమంది కలిసి వచ్చినా వైయస్సార్సీపీ ఒంటరిగానే ప్రతి పంచాయతీ, వార్డు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థానంలో పోటీ చేస్తుందని మాజీ మంత్రి అమర్నాథ్ స్పష్టంచేశారు. వేల హెక్టార్లలో మాత్రమే వరి సాగైంది. అనకాపల్లితో పాటు రాష్ట్రాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలి. ప్రజలను దోచుకోవడమే చంద్రబాబుకు 'కిక్' మంచి చేస్తే తనకు కిక్ వస్తుందని చంద్రబాబు అనకాపల్లిలో సెలవిచ్చారు. ఎంపీ సీఎం రమేష్ కోసం పంచదార్ల కొండను తవ్వేసినందుకా మీకు కిక్ వచ్చింది? నర్సీపట్నం మెడికల్ కాలేజీని ప్రైవేటుకు అమ్మకానికి పెట్టినందుకా? కిక్ వచ్చింది. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులకు రూ.36 కోట్ల బకాయిలు ఎగ్గొట్టినందుకా? గతంలో చంద్రబాబులా తోకముడిచి పారిపోయే నైజం మా నాయకుడిది కాదని... గెలుపోటములతో సంబంధం లేకుండా యుద్ధం చేసి తీరుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, ఎస్ ఇ సి సభ్యులు రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలి..!!





విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 23 జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాలలో మరింతగా భాగస్వామ్యం చేయాలని జాతీయ సేవా పథకం- ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రీజినల్ డైరెక్టర్ శ్రీ ఆర్.సైదా నాయక్ పిలుపునిచ్చారు.స్థానిక ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని జాతీయ సేవా పథకం సెమినార్ హాల్లో నిర్వహించిన ప్రోగ్రామ్ అధికారుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ- సామాజిక కార్యక్రమాల వల్ల మాత్రమే విద్యార్థుల వ్యక్తిత్వం వికసిస్తుందని,నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని అన్నారు.ప్రోగ్రాం అధికారులు జాతీయ సేవా పథక కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథక కో-ఆర్డినేటర్ శ్రీడి. సింహాచలం మాట్లాడుతూ- ప్రోగ్రాం అధికారులు అంతా వలంటీర్లను పూర్వ గణతంత్ర దినోత్సవ శిబిరాలకు సిద్ధం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం విశాఖ జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారులు వై. అనసూయదేవి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ పల్లవి, డాక్టర్ హరిబాబు,జాతీయ సేవా పథక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రీజినల్ డైరెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ సైదా నాయక్ ను అంతా ఘనంగా సత్కరించారు.

## అయ్యప్ప గురు స్వాముల భారీ సమ్మేళనం




విజయవాడ, ఆగస్టు 23 (నేటి శుభోదయ):- తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం అయ్యప్ప గురు స్వాములు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అయ్యప్ప గురు స్వాములు మాట్లాడుతూ శబరిమలై పవిత్రతను కాపాడుతూ, దేశవ్యాప్తంగా కోట్లాది మంది అయ్యప్ప స్వామి భక్తులకు సౌకర్యవంతమైన యాత్ర, మెరుగైన వసతులు, భద్రతతో కూడిన దర్శనం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ శబరిమలై క్షేత్ర ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా భక్తుల అవసరాలకు అనుగుణంగా ప్రయాణ సౌకర్యాలు, వసతులు,మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉంది అని, అలాగే కేరళలోని శబరిమలై అయ్యప్పస్వామి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడతానని గురు స్వాములతో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అయ్యప్ప గురు స్వాములు, టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొమ్మ దేవర రత్నకుమారి, కొలపల్లి గణేష్ , పిట్టల గోవిందు, చైతన్య శర్మ, వి.హెచ్.పి వివిధ క్షేత్రాల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



# ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలు..!! గాలికి వదిలేసిన టిడిపి..??

**- కార్పొరేట్ సంస్థలే దేవాలయం.. బడా బాబులే నా దేవులు"అన్నదే లోకేష్ సిద్ధాంతమా? - తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ - విశాఖ ఎయిర్‌పోర్ట్ 170 మంది కార్మికులను రోడ్డున పడేయడం దారుణం- భోగాపురం ఎయిర్‌పోర్ట్ పేరుతో స్థానిక కార్మికుల ఉపాధిని దెబ్బతీయడం సరికాదు - 170 కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి --- లేకపోతే న్యాయబద్ధంగా ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్‌మెంట్ చేయాలి - కార్మికుల సమస్యను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం -- వైయస్సార్సీపి విశాఖ జిల్లా అధ్యక్షులు మరియు విశాఖ వైసీపీ నార్త్ కోర్డినేటర్ కె.కె.రాజు**








విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 23 విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎన్నో సంవత్సరాలుగా హౌస్ కీపింగ్‌తో పాటు వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న సుమారు 170 మంది కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం అత్యంత దురదృష్టకరమని తీవ్రంగా ఖండిస్తున్నామని వైయస్సార్సీపి విశాఖ జిల్లా అధ్యక్షులు మరియు విశాఖ వైసీపీ నార్త్ కోర్డినేటర్ కె.కె.రాజు స్పష్టం చేశారు. ఆదివారం ఆయన తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్టు కార్మికులకు మద్దతుగా మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విశాఖ విమానాశ్రయంలో పని చేస్తున్న కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకుండా, వారి జీవనోపాధికి భరోసా ఇవ్వకుండా వ్యవహరించడం మానవత్వానికి విరుద్ధం. సంవత్సరాల తరబడి విమానాశ్రయ సేవల్లో భాగస్వాములైన ఈ కార్మికులను ఒక్కసారిగా పక్కన పెట్టడం వల్ల 170 కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులను తొలగించే లేదా వారి ఉపాధిపై ప్రభావం చూపే సందర్భాల్లో వర్తించే కార్మిక చట్టాలు, ఒప్పంద నిబంధనలు, సేవా నిబంధనలను పూర్తిగా పాటించాలి. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే అవకాశం ఉంటే, కార్మికుల అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించలేని పరిస్థితి ఉంటే, వర్తించే చట్టాలు, నిబంధనల ప్రకారం కార్మికులకు రావాల్సిన పూర్తి బకాయిలు, ప్రయోజనాలు, సెటిల్‌మెంట్‌ను పారదర్శకంగా చెల్లించాలన ఇ తక్కువ వేతనాలకు బలవంతం చేయడం, బెదిరింపులకు గురిచేయడం, "ఎక్కడికైనా వెళ్లి పనిచేయండి " అనే ధోరణితో వ్యవహరించడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఉ ద్యోగాలు తెచ్చాం" అని చెప్పడం కాదు... ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలి! రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చామని ప్రభుత్వం పదేపదే ప్రచారం చేస్తోంది. అయితే ఆ పెట్టుబడులతో స్థానిక ప్రజలకు ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. ముఖ్యంగా వాలంటీర్లకు ఇచ్చిన హామీలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాల భవిష్యత్తుపై ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. రేషన్ వాహనాల సిబ్బందికి కూడా ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పేద ప్రజలకు ఇంటింటికీ రేషన్ సరుకులు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న రేషన్ వాహనాల ఆపరేటర్లు, అటెండెంట్ల సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలి. వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉ ందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి పేరుతో కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యత ఇస్తూ, స్థానికంగా ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికుల ఉపాధిని దెబ్బతీయడం మాత్రం అంగీకరించేది లేదన్నారు. అభివృద్ధి అంటే కేవలం భారీ పెట్టుబడులు రావడం కాదు. ఆ అభివృద్ధి ఫలితాలు స్థానిక ప్రజలకు, స్థానిక కార్మికులకు, వారి కుటుంబాలకు అందాలి. స్థానికుల ఉపాధిని కాపాడుతూ కొత్త అవకాశాలను సృష్టించడమే నిజమైన అభివృద్ధి. చంద్రబాబు, లోకేష్‌కు సూటి ప్రశ్న చంద్రబాబు నాయుడు, లోకేష్ విశాఖలో పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో చేస్తున్న ప్రచారం తప్ప, స్థానిక నిరుద్యోగులకు ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఒకవైపు పెట్టుబడులు, ఉద్యోగాల గురించి గొప్పగా ప్రచారం చేస్తూ, మరోవైపు సంవత్సరాలుగా పనిచేస్తున్న 170 మంది కార్మికుల ఉపాధిని ప్రశ్నార్థకం చేయడం ఏ విధమైన అభివృద్ధి? అని ప్రశ్నించారు. మా డిమాండ్లు ఇవే... 1. విశాఖ విమానాశ్రయంలో పనిచేసిన 170 మంది కార్మికులకు తక్షణం ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి. 2. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో అర్హత, అనుభవం ఉన్న స్థానిక కార్మికులకు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలి. 3. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించలేని కార్మికులకు వర్తించే కార్మిక చట్టాలు, ఒప్పంద నిబంధనల ప్రకారం ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్‌మెంట్ చేయాలి. 4. కార్మికులను బెదిరించడం, తక్కువ వేతనాలకు బలవంతం చేయడం వంటి చర్యలకు స్వస్తి చెప్పాలి. 5. రేషన్ వాహనాల ఆపరేటర్లు, అటెండెంట్లు సహా వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి. 6. స్థానిక కార్మికుల ఉపాధిని కాపాడుతూ భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధానాన్ని ప్రభుత్వం ప్రకటించాలి. 170 కుటుంబాలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. 170 మంది కార్మికులు అంటే కేవలం 170 ఉద్యోగాలు కాదు---170 కుటుంబాల జీవనోపాధి, పిల్లల చదువులు, కుటుంబాల భవిష్యత్తు. ఈ కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి... లేదా న్యాయబద్ధంగా పూర్తి సెటిల్‌మెంట్ చేయాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే కార్మిక కుటుంబాలు, కార్మిక సంఘాలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనం? "కార్పొరేట్ సంస్థలే దేవాలయం.. బడా బాబులే నా దేవులు" అన్నదే లోకేష్ సిద్ధాంతమా? తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ మాట్లాడుతూ... అన్యాయాన్ని ప్రశ్నిస్తానని, ప్రజల పక్షాన నిలబడతానని చెప్పే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారని బి.వి.రామ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై గళం విప్పుతామని చెప్పిన నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత అదే సమస్యలపై ఎందుకు నోరు మెదపడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రజలే దేవుళ్ళు, పేదల సంక్షేమమే పరమావధి అనే ఆలోచనలతో రాజకీయాల్లో కొత్త ఒరవడి తీసుకొచ్చారని గుర్తు చేశారు. అయితే నేటి టీడీపీ నాయకత్వం ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను పక్కన పెట్టి కార్పొరేట్ సంస్థలు, బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. "కార్పొరేట్ సంస్థలే దేవాలయం.. బడా బాబులే నా దేవుళ్లు" అన్నదే లోకేష్ రాజకీయ సిద్ధాంతంగా మారిపోయిందా అని బి.వి.రామ్ ప్రశ్నించారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి పేదలు, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలే పునాది అని, అలాంటి పార్టీ విధానాలు నేడు ఎటు దారితీస్తున్నాయో టీడీపీ నాయకత్వం ప్రజలకు వివరించాలని ( కంటే పెద్దల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తున్నామా? లేక పెద్దల కోసం రాజకీయాలు చేస్తున్నామా? అనే ప్రశ్నకు టీడీపీ నాయకత్వం సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. పవన్ కళ్యాణ్ గతంలో చెప్పిన "అన్యాయాన్ని ప్రశ్నిస్తాం" అనే మాటలను గుర్తుచేస్తూ, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఆయన తన వైఖరిని స్పష్టంగా ప్రకటించాలని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ డిమాండ్ చేశారు. వీరితోపాటు వైసీపీ యలమంచిలి కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, వైయస్సార్సీపి విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, వైఎస్ఆర్సిపి నాయకులు జియాని శ్రీధర్, బాణాల శ్రీనివాసరావు, పెద్దత్తున ఎయిర్ పోర్టు కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీలోకి భారీ చేరికలు:





విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 23 ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, సంక్షేమ పాలన మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) చేపడుతున్న విస్తృత అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారీగా చేరికలు జరిగాయి. విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52వ వార్డు మర్రిపాలెం వుడా లేఅవుట్‌లో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ వాసుదేవరావు ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) సమక్షంలో వైసీపీ ముఖ్య నాయకులు పార్టీలో చేరారు. ముఖ్యంగా సిహెచ్.వి. సురేష్, కుందా రవి, బి. కనకారావు, డి. దినేష్, పి. గౌతం, సిహెచ్. సుధా, మనీ, అరుణ శ్రీ, కె. రమా సహా మొత్తం 151 మంది మహిళలు, పురుషులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గణబాబు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వుడా కాలనీ ఒక మోడల్ కాలనీ; విశాఖను ప్రపంచపటంలో నిలుపుతున్న ఎన్డీయే కూటమి: ప్రభుత్వ విప్ గణబాబు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు: - వుడా కాలనీ ప్రత్యేకత: "విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో దిగిన వారికి నగరాన్ని, విశాఖ ప్రజల జీవనశైలిని చూపించాలంటే 'మా వుడా కాలనీకి రండి' అని గర్వంగా చెబుతుంటాను. దాదాపు 30 ఏళ్ల క్రితం (1995-96 లో) ఏర్పడిన ఈ కాలనీ ఒక హిల్ స్టేషన్ వాతావరణాన్ని తలపిస్తూ, అభివృద్ధికి ఆదర్శంగా నిలిచింది. ఇక్కడ నివసించే పెద్దలు, యువత, అసోసియేషన్ సభ్యులందరూ కలిసికట్టుగా కాలనీని మోడల్‌గా తీర్చిదిద్దారు. కాలనీలోని చక్కటి మౌలిక వసతులు, పార్కులు ప్రజల భాగస్వామ్యానికి నిదర్శనం." లి విశాఖ అభివృద్ధి -- పెట్టుబడుల ప్రవాహం: "గత ప్రభుత్వంలో రాజధాని లేని రాష్ట్రంగా మారి, పెట్టుబడులు వెనక్కి పోయి రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. అయితే ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖచిత్రం మారింది. వైజాగ్ ఎకనామిక్ రీజియన్ పేరుతో భారీ పెట్టుబడులు వస్తున్నాయి. దావోస్ సదస్సుల్లో పాల్గొని పెట్టుబడిదారులను ఆకర్షించాం. ప్రపంచ ప్రఖ్యాత ఆర్సెలర్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ ప్లాంట్ విశాఖ పరిసరాల్లో ఏర్పాటు కావడం ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి లభించనుంది. అలాగే టీసీఎస్, గూగుల్, ఏఐ, డేటా సెంటర్లు లాంటి అంతర్జాతీయ సంస్థలు విశాఖ వైపు చూస్తున్నాయి." లి కూటమి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: "ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు మాట్లాడతాం. జీవీఎంసీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో, విశాఖ నగరంలో తొలి చేరికల కార్యక్రమం ఈ వుడా కాలనీ నుంచే ప్రారంభం కావడం శుభపరిణామం. రాబోయే ఎన్నికల్లో వార్డు పరిధిలో నిలబడే కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో, ఉ త్సాహంగా పనిచేయాలి." ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ వై. తిరుమల రావు, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ వెంకుమహంతి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు వాసుదేవరావు, సూర్యనారాయణ, పట్నాయక్, సుబ్బారావు పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీమ సాహిత్యానికి దర్పణం 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం-రాయలసీమ భాగస్వామ్యం' పుస్తకం

కడప, (నేటి శుభోదయ న్యూస్) : సీమ సాహిత్య చరిత్రకు దర్పణంగా 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం-రాయలసీమ భాగస్వామ్యం' గ్రంథం నిలుస్తుందని డా॥ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి.జయరామిరెడ్డి అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం రోజున 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం-రాయలసీమ భాగస్వామ్యం' ప్రత్యేక సంచిక, ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన 'దర్శనం' (నాటక వ్యాసాలు) గ్రంథాల ఆవిష్కరణ సభ జరిగింది. ఆచార్య బి.జయరామిరెడ్డి, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, డా॥వెన్నపూస మారుతి శంకర్‌రెడ్డి, డా॥ ఏల్చూరి మురళీధర రావు, డా॥ శాంతి నారాయణ, డా॥ వి.ఆర్.రాసాని, డా॥ ఎం.హరికిషన్, జింకా సుబ్రహ్మణ్యం, రచయితల సంఘ సభ్యులు కలసి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య బి.జయరామిరెడ్డి హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ సమకాలీన అభివృద్ధిలో సాంకేతికత మనిషి మనుగడకు ఎంత ముఖ్యమో, సాహిత్యం మనిషి ఆనందకర జీవితానికి అంతే ముఖ్యమన్నారు. పుస్తకాల్లో నిత్య జీవిత సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయని, నేటి పిల్లలకు పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించాల్సిన బాధ్యత మనపై ఉ ందన్నారు. ప్రజల జీవన విధానాన్ని మార్చేలా ఈ పుస్తకం ఉందన్నారు. మరో వెయ్యేళ్ళ తర్వాత కూడా ఈ పుస్తకంపై చర్చించుకునే రోజు వస్తుందన్నారుభాధ్యక్షులు, వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ 29 మంది పరిశోధకులు ఏడాదిన్నరపాటు శ్రమించి, రచించిన 32 వ్యాసాలతో ఈ గ్రంథాన్ని తీసుకువచ్చామన్నారు. తమ సంఘం సాహిత్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తోందన్నారు. ప్రసిద్ధ తెలుగు సాహిత్య విమర్శకులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం-రాయలసీమ భాగస్వామ్యం' గ్రంథ సమీక్ష చేస్తూ ఈ గ్రంథం రాయలసీమ ఆత్మగౌరవానికి పతాకగా, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా, దుష్ప్రచారాన్ని ప్రతిఘటించేదిగా, భాషా సాహిత్యాల ప్రగతిశీల సూచికగా అభివర్ణించారు. పరిశోధకులు రాయలసీమ భవిష్యత్తు గురించి రాయాలనుకుంటే ఆధార గ్రంథంగా ఇది ఉ పయుక్తమవుతుందన్నారు. అందులోని 32 వ్యాసాలను విశ్లేషించారు. విశిష్ట అతిథి, ప్రముఖ క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులు డా॥వెన్నపూస మారుతి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ విశిష్టత నేడు ఆవిష్కరించుకున్న గ్రంథంలో కనిపిస్తోందన్నారు. ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి రచించిన 'దర్శనం' (నాటక వ్యాసాలు) పుస్తకాన్ని గౌరవ అతిథి, ప్రఖ్యాత సాహితీవేత్త డా॥ ఏల్చూరి మురళీధర రావు సమీక్ష చేస్తూ దర్శనమనే మాట లోతైన అర్థంతో కూడుకున్నదని, అందుకు తగ్గట్లుగా ఈ పుస్తకం ఉందన్నారు. మరో గౌరవ అతిథి, రాయలసీమ ప్రజా రచయిత డా॥ శాంతి నారాయణ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఎనభై శాతం సాహిత్యసృష్టి రాయలసీమ రచయితలదేనన్నారు. సుప్రసిద్ధ కావ్యాలన్నీ రాయలసీమ నుంచే ఈ గ్రంథం రాయలసీమ ఆత్మగౌరవానికి పతాకగా, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా, దుష్ప్రచారాన్ని ప్రతిఘటించేదిగా, భాషా సాహిత్యాల ప్రగతిశీల సూచికగా అభివర్ణించారు. పరిశోధకులు రాయలసీమ భవిష్యత్తు గురించి రాయాలనుకుంటే ఆధార గ్రంథంగా ఇది ఉ పయుక్తమవుతుందన్నారు. అందులోని 32 వ్యాసాలను విశ్లేషించారు. విశిష్ట అతిథి, ప్రముఖ క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులు డా॥వెన్నపూస మారుతి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ విశిష్టత నేడు ఆవిష్కరించుకున్న గ్రంథంలో కనిపిస్తోందన్నారు. వచ్చాయని ఉదహరించారు. ఇరవయ్యేళ్ళ కిందట సీమ సాహిత్యంపై తాము పుస్తకం తెచ్చే ప్రయత్నం చేశామని, అది ఫలవంతం కాలేదని, అది నేడు వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం నెరవేర్చడం అభినందనీయమన్నారు. ఆత్మీయ అతిథి, ప్రముఖ కథ, నవల, నాటక రచయిత డా॥ వి.ఆర్.రాసాని మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ప్రయోగాలు చేసిన ఘనత రాయలసీమవారిదేనన్నారు. మరో ఆత్మీయ అతిథి, కథారచయిత డా॥ ఎం.హరికిషన్ మాట్లాడుతూ భవిష్యత్తులో రాయలసీమపై పరిశోధన చేయాలనుకునేవారికి ఈ పుస్తకంలోని అంశాలు పరిశోధన వస్తువులుగా ఉ పయోగపడతాయన్నారు. అతిథులను, సంపాదక మండలిని, వివిధ రంగాల్లో కృషి చేస్తున్న యువ కళాకారులైన తలిశెట్టి శ్రీవాణి అర్జున్, ఆకెపోగు జయచంద్రరావు, కస్తూరి అప్పలనాయుడు, చల్లా హిమహారతి, చాట్ల గంగరాజు, వై.మనోహరరావులను ఘనంగా సత్కరించారు. కథా రచయిత డా॥ తవ్వా వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం సభా నిర్వహణ చేశారు. డా॥ సిద్దమూర్తి రాజగోపాల రెడ్డి, డా॥ కోడూరు స్వతంత్రబాబు, కొండూరు జనార్దనరాజు, సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.